నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
1
మెదక్
శుక్రవారం | 29 నవంబర్ 2024 | www.navatelangana.com

రాష్ట్రస్థాయి హాకీ పోటీలకు భేల్ భారతీయ విద్యా భవన్స్ విద్యార్థులు



నవతెలంగాణ-రామచంద్రాపురం

హుజూరాబాద్‌లో నవంబర్ నేటి(శుక్రవారం) నుంచి డిసెంబర్ 1 వరకు జరిగే ఎస్జీఎఫ్ఐ 68వ రాష్ట్రస్థాయి హాకీ పోటీల్లో రామచంద్రాపురంలోని భేల్ టౌన్షిప్‌లో గల భారతీయ విద్యా భవన్స్ పబ్లిక్ స్కూల్ విద్యార్థులు పాల్గొననున్నారు. అక్టోబర్ నెలలో కందిలోని డీఏవి స్కూల్లో జరిగిన జిల్లా స్థాయి హాకీ పోటీల్లో భవన్స్ విద్యార్థులు పాల్గొని ప్రతిభ సాధించి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. అండర్ 14 జిల్లా స్థాయి నుంచి ఎంపికైన భారతీయ విద్యా భవన్స్ విద్యార్థులు బాలురు తడుక సాయి నిశాంత్, ప్రసాద్, బాలికలు జ్యోతిర్మయి, నిఖిత, దేవ హర్షిని, అక్షయ.. హుజూరాబాద్‌లో జరిగే రాష్ట్ర స్థాయి పోటీలకు గురువారం పయనమయ్యారు. విద్యార్థులకు పాఠశాల ప్రిన్సిపల్ ఉమా శాస్త్రి, వైస్ ప్రిన్సిపల్ శ్రీవాణి, హెడ్ మిస్సెస్ భాను నిర్మల మరియు పిఈటీ బృందం శుభాకాంక్షలు తెలిపారు.

సదాశివపేటలో ట్రెయినీ ఐఏఎస్, ఐపీఎస్ అధికారుల పర్యటన



నవతెలంగాణ-సదాశివపేట

సదాశివపేట మున్సిపాల్టీ కార్యాలయాన్ని ఎంసీహెచ్ఆర్డీ హైదరాబాద్‌లో ట్రెయినీ చేస్తున్న పదకొండు మంది ఐఏఎస్, ఐపీఎస్, ఐఎఫ్ఎస్ అధికారులు గురువారం సందర్శించారు. కార్యాలయంలోని వివిధ సెక్షన్ అధికారులతో పట్టణంలో జరుగుతున్న అభివృద్ధి గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం పట్టణంలోని ఉబ చెరువుపై జరిగిన డెవలప్మెంట్ యాక్టివిస్‌ను పరిశీలించారు. అక్కడినుండి హనుమాన్ నగర్ కాలనీలోని మిషన్ భగీరథ వాటర్‌ట్యాంక్‌ను సందర్శించి పట్టణంలో మంచినీటి సరఫరా ఏ విధంగా జరుగుతుందో అధికారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం సిద్దాపూర్ కాలనీలో గవర్నమెంట్ హాస్పిటల్‌లో విధుల్లో ఉన్న డాక్టర్ల పనితీరును అక్కడే ఉన్న పేషంట్లకు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్పర్సన్ శివరాజ్ పాటిల్, వైస్‌చైర్మెన్ చింతాగోపాల్,కమిషనర్ ఉమా, టీపీఓ భాస్కర్, మున్సిపల్ ఇంజనీర్ రాజేష్, మేనేజర్ ఉమేందర్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

సీపీఓలో జరిగిన అగ్నిప్రమాదంపై విచారణ జరిపించాలి



నవతెలంగాణ-సంగారెడ్డి

సంగారెడ్డి కలెక్టర్ కార్యాలయంలోని సీపీఓ ఆఫీస్‌లో ఇటీవలే జరిగిన అగ్నిప్రమాదంపై సమగ్ర విచారణ జరిపించాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి గొల్లపల్లి జయరాజు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు జిల్లా కలెక్టర్‌కి మెయిల్ ద్వారా వినతిపత్రం అందించినట్టు జయరాజు తెలిపారు. జిల్లాకు సంబంధించి ముఖ్యమైన కార్యాలయంలో జరిగిన అగ్ని ప్రమాదం వల్ల కంప్యూటర్, ఏసీ, కొన్ని ఫైళ్ల దగ్ధమయ్యాయని.. దీనిపై అనేక మంది పలు అనుమానాలను వ్యక్తం చేస్తున్నారన్నారు. అంతేకాకుండా పత్రికల్లో కూడా కథనా లు వస్తున్నాయన్నారు. వీటన్నింటిని నివృత్తి చేయాల్సిన బాధ్యత ప్రభుత్వానిదే అన్నారు. కార్యాలయ సిబ్బంది ట్యూబ్‌లైట్ స్విచ్ వేసిన కాసేపటికే షార్ట్‌సర్క్యూట్ జరిగిందని అంటున్నారని.. కాబట్టి ఈ ఘటనపై సమగ్ర విచారణ జరపించాలన్నారు.

బిక్షాటన చేసే వ్యక్తి అర్ధరాత్రి మృతి చెందాడు



నవతెలంగాణ-కంది

సంగారెడ్డిరూరల్ పరిధిలోని పోతిరెండ్డిపల్లి చౌరస్తా సమీపంలోని నందిని టిఫిన్ సెంటర్ వద్ద గుర్తు తెలియని వ్యక్తి గురువారం మృతి చెందాడు. మృతుని వయస్సు సుమారు 35 నుంచి 40 ఏండ్లు ఉంటుందని పోలీసులు తెలిపారు. హోటళ్ల వద్ద బిక్షాటన చేస్తూ ఇక్కడే తిరుగుతూ ఉండేవారని.. ఈ క్రమంలో ఈనెల 27న మధ్యరాత్రి పడుకొన్న వద్దనే మృతి చెందినటు పోలీసులు తెలిపారు. మృతుడు సన్నగా చామ నచాయ రంగు కలిగి నల్లని తలవెంట్రుకలు ఉన్నాయన్నారు. గుండ్రని మొఖం కలిగి ఒంటిపై బూడిదరంగు మాసిన ప్యాంటు, పసుపు రంగు నల్లని గీతల తెరికాట్ ఫుల్ షర్ట్ ఉన్నదన్నారు. మృతదేహాన్ని సంగారెడ్డి ప్రభుత్వ మార్చురిలో భద్రపరిచారు. ఎవరైనా గుర్తు పడితే సంగారెడ్డి రూరల్ ఎస్‌హెచ్ఓ 8712656746, 8712656719 సమాచారం తెలపాలన్నారు.



కలహాల కాంగ్రెస్

కలహాల కాపురంలా మారింది కాంగ్రెస్ పార్టీ తీరు. అధికారంలో ఉన్నా ఎవరికి వారే గ్రూపులు నడుపుతున్నారు. ఐక్యత అనేది చేతల్లో కాదు కనీసం మాటల్లో సైతం కనిపించట్లేదనే చర్చ ఉంది. ఓడిపోయిన చోట కదలికల్లేని పరిస్థితి ఉంటె గెలిచిన చోటేమో అక్కడ తప్ప మరో చోట పట్టు సాధించే పరిస్థితిలేదనే చెప్పాలి. ఉమ్మడి జిల్లాలో ముగ్గురు మంత్రులు చక్రం తిప్పుతున్నా అందర్నీ ఒక్కతాటిపై నడిపే పరిస్థితిలేదు. ఎందుకంటే ఆ మంత్రుల మధ్యే సఖ్యతలేదనే వాదన ఉంది. గెల్చిన ఎమ్మెల్యేలు వారి నియోకజవర్గాల్లోనూ సరిగ్గా ప్రజలకు అందుబాటులో ఉండట్లేదనే విమర్శలున్నాయి. ముఖ్యంగా ప్రభుత్వం అమలు చేసే సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనుల్ని ప్రజల్లోకి తీసుకెళ్లే విషయంలో ముందడుగు లేకపోవడంతో విపక్షాలు ప్రజా సమస్యలపై కేంద్రీకరించ పని చేస్తున్నాయి.

- అధికారమున్నా ఐక్యత శూన్యం
- ఉమ్మడి జిల్లాలో ఎవరి దారి వారిదే
- పటాన్‌చెరులో మూడు ముక్కలాట
- ఆందోల్ అభివృద్ధిపైనే దామోదర దృష్టి
- ఓడిపోయిన చోట కదలికల్లేని వైనం

నవతెలంగాణ-మెదక్ ప్రాంతీయ ప్రతినిధి

ఉమ్మడి మెదక్ జిల్లాలో అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లోనూ కాంగ్రెస్ ఆశించిన ఫలితాల్ని సాధించలేకపోయింది. పది అసెంబ్లీ నియోజకవర్గాల్లో కేవలం మూడు చోట్ల మాత్రమే గెలిపించిన కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక పటాన్‌చెరు ఎమ్మెల్యేలను అక్రమాస్తుల కేసుల విషయంలో వత్తిడి చేసి పార్టీలోకి చేర్చుకోగలిగింది. అంతకు మించి ముఖ్యమైన నాయకత్వాన్ని పెద్దగా కాంగ్రెస్ వైపు తిప్పుకోలేకపోయింది. ఎంపీ ఎన్నికల్లోనూ జహీరాబాద్‌లో గెల్చినా మెదక్ స్థానాన్ని బీజేపీకి అప్పజెప్పింది. అసెంబ్లీ, ఎంపీ ఎన్నికల్లో కాంగ్రెస్ తరపున పోటీ చేసి ఓడిపోయిన నాయకులు ఆర్థికంగా నష్టపోవడతో నియోజవర్గాల్లో పెద్దగా పర్యటించట్లేదు. కొన్ని ముఖ్యమైన ప్రోటోకాల్ కార్యక్రమాలకు హాజరవ్వడం తప్ప క్షేత్రస్థాయి లో పార్టీ, ప్రభుత్వ పరంగా కార్యక్రమాలు నిర్వహించి పార్టీని బలోపేతం చేసే ప్రయత్నాలేమీ కనిపించట్లేదనే వాదన ఉంది. ఎమ్మెల్యేలు గెల్చిన వాళ్లల్లోనూ ఒకరు నియోజకవర్గానికి తరచూ వచ్చిపోవడం తప్ప ప్రజలకు, పార్టీ కార్యకర్తలకు సైతం అందుబాటులో ఉండట్లేదనే విమర్శలున్నాయి. మంత్రి, మరో ఎమ్మెల్యే మాత్రం తమ నియోజకవర్గానికే అధిక ప్రాధాన్యతనిస్తూ అభివృద్ధి కార్యక్రమాలపై దృష్టి సారిస్తున్నారు.

మంత్రులు ముగ్గురు...మూడు దార్లు

ఉమ్మడి మెదక్ జిల్లా నుంచి ఆందోల్ ఎమ్మెల్యే దామోదర్ రాజనర్సింహ రాష్ట్ర మంత్రివర్గంలో కీకల మంత్రిగా కొనసాగుతున్నారు. ఆయన ఉమ్మడి జిల్లాకు ప్రాతినిధ్యం వహించే స్థాయిలో ఉన్నాయి. ఆతన ఉమ్మడి రాష్ట్రంలోనే డిప్యూటీ సీఎంగా పనిచేశారు. ప్రస్తుతం వైద్య, ఆరోగ్య శాఖకు ప్రాతినిధ్యం వహిస్తూ రాష్ట్ర మంతటా ఆరోగ్య శాఖను చూడడంతో పాటు సంగారెడ్డి జిల్లా కేంద్రంగా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఆయనతో పాటు కొండా సురేఖ ఉమ్మడి జిల్లా ఇంచార్జ్ మంత్రి హోదాలో పర్యటిస్తూ వస్తున్నారు. ఆమె సైతం పట్టు సాధిస్తున్నారు. దామోదర్ దగ్గరికెళ్లి పనులు చేయించుకోలేని నాయకత్వం ఇంచార్జి మంత్రిని ఆశ్రయిస్తున్నారు. మరో పక్క సిద్దిపేట జిల్లా పరిధిలో ఉన్న హుస్నాబాద్ ఎమ్మెల్యేగా గెల్చిన పొన్నం ప్రభాకర్ సైతం బీసీ, రవాణా మంత్రిగా ఉన్నారు. మంత్రివర్గంలో కీలకమైన నేతగా ఉన్న పొన్నం సైతం సిద్దిపేట జిల్లాలో పట్టుబిగించారు. ఇలా ముగ్గురు మంత్రులు మూడు దారుల్లో వెళ్తుండడతో పార్టీ ఒక్కతాటిగా నడిసే పరిస్థితి లేకుండా పోయిందని కాంగ్రెస్‌కు చెందిన కొందరు పాత కాంగ్రెస్ నాయకులు వాపోతున్నారు.

నియోజకవర్గాల్లో గ్రూపుల లొల్లి

అన్ని నియోజకవర్గాల్లోనూ కాంగ్రెస్‌లో రెండు మూడు గ్రూపులుగా పని చేస్తున్నారు. ముఖ్యంగా పటాన్‌చెరు వంటి కీలక నియోజకవర్గంలో మూడు ముక్కలాటగా ఉంది. మొదటి నుంచి పార్టీలో పనిచేస్తూ వచ్చి ఎమ్మెల్యేగా పోటీ చేసి ఓడిపోయిన కాట శ్రీనివాస్ గౌడ్‌ను కాదని నీలం మధును పార్టీలో చేర్చుకుని ఎంపీ టికెట్ ఇచ్చారు. ఆయన ఓడిపోయాక రెండు గ్రూపులుగా మారింది. వెనువెంటనే బీఆర్ఎస్ ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డిని లాగేశారు. దీంతో పటాన్‌చెరు కాంగ్రెస్ మూడు ముక్కలాటగా మారింది. ఎమ్మెల్యే ఏకంగా సీఎం అండతో స్థానిక మంత్రిని సైతం పట్టించుకోవట్లేదనే చర్చ ఉంది. జహీరాబాద్‌లో ఓడిపోయిన చంద్రశేఖర్, ఎంపీ సురేష్ షెట్కర్, సెట్విన్ కార్పొరేషన్ చైర్మన్ గిరిధర్‌రెడ్డి ఎవరికి వారే కార్యాలయాలు పెట్టుకుని క్యాంపు రాజకీయాలు నడుపుతున్నారు. అందరూ ఒక్కటిగా ఉండాల్సిందిపోయి మూడు ముక్కలాటగా కొనసాగుతున్నారు. నారాయణఖేడ్‌లో సైతం కాంగ్రెస్ ఎంపీ, ఎమ్మెల్యేలు కూడా రెండు క్యాంపులుగా కొనసాగుతున్నారు.

ఓడిపోయిన నియోజకవర్గాల్లో స్థబ్దత

కాంగ్రెస్ ఓడిపోయిన అసెంబ్లీ నియోజకవర్గాల్లో స్తబ్దత కొనసాగుతుంది. ముఖ్యంగా సిద్దిపేట, దుబ్బాక, గజ్వేల్, జహీరాబాద్, సంగారెడ్డి, నర్సాపూర్, పటాన్‌చెరులో కాంగ్రెస్ ఓడిపోయింది. అక్కడ పోటీ చేసి ఓడిపోయిన నాయకులు మొదటి ఆరు నెళ్ల పాటు యాక్టీవ్ పాలిటిక్స్ చేశారు. ఆ తర్వాత ప్రభుత్వ పరంగా పెద్దగ వాళ్లకు గుర్తింపు కల్గిన పదవులేమి రాకపోవడంతో వాళ్లంతా మొక్కుబడి కార్యక్రమాలకే పరిమితమవుతున్నారు. నియోజకవర్గ ఇంచార్జీలుగా పిలవబడుతున్నా అధికారిక కార్యక్రమాల్లో పాల్గొనడంతో నర్సాపూర్, గజ్వేల్, దుబ్బాక, సంగారెడ్డి, జహీరాబాద్ ప్రాంతాల్లో అనేక సార్లు వివాదాలు జరిగాయి. స్థానికంగా విపక్షానికి చెందిన ఎమ్మెల్యేలు ఉండగా కాంగ్రెస్ నాయకుల్ని ఎలా ప్రోటోకాల్ పేరిట గౌరవిస్తారనే విమర్శలు పెద్ద ఎత్తున రావడంతో ఓడిపోయినా నాయకులు సైతం కాస్త వెనకడుగేస్తున్నారు. మరోపక్క ఎన్నికల్లో విపరీతంగా ఖర్చు పెట్టి ఆర్థికంగా దెబ్బతిన్నారు.

ఆందోల్ అభివృద్ధిపై మంత్రి దృష్టి

సంగారెడ్డి, మెదక్, సిద్దిపేట మూడు జిల్లాలకు మంత్రిగా ఉన్న దామోదర్ రాజనర్సింహ ఆందోల్ నియోజకవర్గం అభివృద్ధిపైనే దృష్టి సారించారు. దాదాపు రూ.600 కోట్ల నిధులతో వివిధ అభివృద్ధి పనుల్ని చేపట్టేందుకు శంఖుస్థాపనలు చేస్తూ పోతున్నారు. ఇప్పటికే అనేక పనులకు శంఖుస్థాపన చేశారు. అదే విధంగా వైద్య, ఆరోగ్య శాఖలో ఆసుపత్రుల్ని మెరుగుపర్చడం, సంగారెడ్డి జిల్లాలో అదనంగాఆ ఆరు 108 అంబులెన్స్‌లు సమకూర్చడం, మెడికల్ కళాశల భవనాలు పూర్తి చేయడం, ఉప కేంద్రాల భవనాల నిర్మాణం వంటి పనులపై మంత్రి దృష్టి సారించారు. సంగారెడ్డిలో తూర్పు జగ్గారెడ్డి, పటాన్‌చెరులో ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి, జహీరాబాద్‌లో చంద్రశేకర్, నారాయణఖేడ్‌లో ఎమ్మెల్యే సంజీవరెడ్డి సైతం మంత్రికి కాస్త దూరంగానే ఉంటున్న పరిస్థితి ఉంది.

ఆడపిల్లలు అధైర్య పడొద్దు

- మగ పిల్లల కంటే ఎందులోనూ తక్కువ కాదు
- ఆకునూరు మురళి, రాష్ట్ర విద్యా కమిషన్ చైర్మన్.
- జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరుతో కలిసి వసతి సంక్షేమ వసతి గృహాలు కేజీబీవీ పాఠశాలలు, సంగారెడ్డి ఇంటిగ్రేటెడ్ బాయ్స్ హాస్టల్ తనిఖీ.
- విద్యార్థులతో కలిసి భోజనం చేసిన, విద్యా కమిషన్ చైర్మన్, కలెక్టర్లు.



నవతెలంగాణ-మెదక్ ప్రాంతీయ ప్రతినిధి

ఆడపిల్లలు అధైర్య పడద్దని ఆడపిల్లలు మగవారి పిల్లల కంటే ఎందులోనూ తీసిపోరని రాష్ట్ర విద్యా కమిషన్ చైర్మన్, విశ్రాంత ఐఏఎస్ అధికారి ఆకునూరి మురళి అన్నారు. గురువారం సాయంత్రం సంగారెడ్డి జిల్లా, మండల కేంద్రమైన కొండాపూర్‌లోని కేజీబీవీ పాఠశాలను, కొండాపూర్ మండలం మల్లెపల్లిలోని సాంఘిక సంక్షేమ శాఖ బాలికల వసతి గృహాన్ని, సంగారెడ్డి హాస్టల్ గడ్డలోని ఇంటిగ్రేటెడ్ బాయ్స్ హాస్టల్‌ను జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరుతో కలిసి తనిఖీ చేశారు ఈ సందర్భంగా సంగారెడ్డి ఇంటిగ్రేటెడ్ బాయ్స్ హాస్టల్‌లో కలెక్టర్, విద్యా కమిషన్ చైర్మన్లు విద్యార్థులతో కలిసి రాత్రి భోజనం చేశారు. ఈ సందర్భంగా వారు కస్తూరిబా పాఠశాల సాంఘిక సంక్షేమ వసతి గృహాలు ఇంటిగ్రేటెడ్ బాయ్స్ హాస్టల్ లలో వంట గదులు, స్టోర్ రూమ్ లు, డైనింగ్ హాలు, మూత్రశాలలో మరుగుదొడ్లు, గదులను పరిశీలించారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనం మేను ప్రకారం పెట్టాలని సిబ్బందికి సూచించారు. ఈ సందర్భంగా కస్తూరిబా బాలికల పాఠశాలలో విద్యార్థులతో విద్యా కమిషన్ చైర్మన్ మాట్లాడారు. అధైర్యం చెందొద్దని పోటీపడి అనుకున్నది సాధించాలని, ఉన్నత లక్ష్యం ఏర్పాటు చేసుకొని ఆ లక్ష్యాన్ని సాధించేవరకు విద్యపై దృష్టి సారించాలని ఉన్నత స్థాయికి ఎదగాలని సూచించారు.. ఐఏఎస్, ఐపీఎస్ లాంటి ఉన్నత పదవుల్లో ఉన్న ఎంతోమంది అధికారులు ప్రభుత్వ పాఠశాలల్లో చదివిన వారే అన్నారు. సంక్షేమ వసతి గృహాలు ,సంక్షేమ గురుకుల పాఠశాలలో కేజీబీవీబీలలో భోజనాల తయారీ కోసం వినియోగించే కారంపొడి, అల్లం వెల్లుల్లి పేస్టు, పసుపు, గరం మసాలా, సాంబార్ పౌడర్ లాంటి పొడులను రెడీమేడ్‌వి వాడవద్దన్నారు. ఇక్కడే తయారు చేసుకోవాలని సూచించారు. పది రోజులపాటు రాష్ట్రంలోని అన్ని జిల్లాలలో సంక్షేమ వసతిగృహాలు, కేజీబీవీ పాఠశాలలు, సంక్షేమ గురుకుల పాఠశాలలో తనిఖీలు నిర్వహించనున్నట్లు రాష్ట్ర విద్యా కమిషన్ చైర్మన్ తెలిపారు. చలికాలంను దృష్టిలో పెట్టుకొని విద్యార్థులకు వెంటనే బ్లాంకెట్లు , స్వెటర్లు పంపిణీ చేయాలని జిల్లా కలెక్టర్‌ను విద్యా కమిషన్ చైర్మన్ ఆదేశించారు. సంక్షేమ వసతి గృహాలు సంక్షేమ గురుకుల పాఠశాలలో అవసరమైన మరమత్తు పనులు వెంటనే చేపట్టాలని సూచించారు. విద్యార్థుల సమస్యలను తెలుసుకున్నారు విద్యార్థి సమస్యలపై ప్రభుత్వానికి పూర్తిస్థాయి నివేదికను అందజేసి సమస్యలు పరిష్కరించేలా చర్యలు తీసుకోనున్నట్లు విద్య కమిషన్ చైర్మన్ తెలిపారు. కార్యక్రమంలో సంక్షేమ శాఖ అధికారి అఖిలేష్ రెడ్డి, జిల్లా విద్యాశాఖ అధికారి వెంకటేశ్వర్లు, సంగారెడ్డి తహశీల్దార్ దేవదాస్, వార్డెన్లు సంబంధిత సిబ్బంది పాల్గొన్నారు.



మాలల సింహ గర్జన సభను విజయవంతం చేయాలి

- మాల మహానాడు అధ్యక్షులు



నవతెలంగాణ-నిజాంపేట

మండల పరిధిలోని గ్రామాల మాల సోదర సోదరీమణులు హైదరాబాదులోని పరేడ్ గ్రౌండ్‌లో డిసెంబర్ 1వ తేదిన జరిగే మాలల సింహగర్జన బహిరంగ సభను విజయవంతం చేయాలని మండల మాల మహానాడు అధ్యక్షుడు బండారి చంద్రయ్య కోరారు. మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి నిర్వహిస్తున్న మాలల సింహ గర్జన బహిరంగ సభను విజయవంతం చేయాలన్నారు. తెలంగాణ రాష్ట్రంలో మాలలకు అడుగడుగునా అన్యాయం జరుగుతుందన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో మస్కూరి వతన్, నీరుడువతన్ తొలగించారని మాలలకు ఎలాంటి ఆధారం లేకుండా చేస్తున్నారన్నారు. మాలల జీవనాధారమైన వృత్తులను ప్రభుత్వాలు కనుమరుగు చేస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. మాలలతో పెట్టుకుంటే కేసీఆర్ ప్రభుత్వం కూలిపోయిందని అదేవిధంగా బీజేపీ ప్రభుత్వము కూడా కూలిపోతుందన్నారు. డిసెంబర్ 1న జరిగే మాలల సింహగర్జన బహిరంగ సభను జయప్రదం చేయాలని ఆయన కోరారు.

అసెంబ్లీ సమావేశాల్లోగా కార్మికుల జీతాలు పెంచాలి





నవతెలంగాణ-జహీరాబాద్, పటాన్‌చెరు

రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ హాస్పిటల్లో పనిచేస్తున్న కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ కార్మికుల వేతనాలను అసెంబ్లీ సమావేశాల్లోగా పెంచాలని.. లేని యెడల కార్మికులతో కలిసి సమ్మె చేస్తామని సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు, మెడికల్ అండ్ హెల్త్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు భూపాల్ ప్రభుత్వాన్ని హెచ్చరించారు. జహీరాబాద్ ప్రభుత్వ ఆసుపత్రి ఎదుట సీఐటీయూ జెండాను ఆవిష్కరించి.. అలా గే పటాన్ చెరులో ఏరియా హాస్పిటల్‌లో పనిచేస్తున్న కార్మిక ులతో సమావేశమై మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం కాంట్రా క్ట్ ఔట్సోర్సింగ్ కార్మికులను పూర్తిగా విస్మరించింద న్నారు. ఆ కార్మికులకు తక్షణమే కనీస వేతనం రూ.26,000 ఇవ్వాలని, పీఎఫ్ ఈఎస్ఐని సక్రమమైన పద్ధతిలో జమ చేయాలన్నారు. కాంట్రాక్టు వ్యవస్థను రద్దు చేసి పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేశారు. వారికి వస్తున్న వేతనం లోంచి కూడా కాంట్రాక్టర్లు వేల రూపాయలు కాజేస్తున్నా చర్యలు తీసుకోకపోవడం సరికాదన్నారు. ఐక్య పోరాటాలతోనే సమస్యలు పరిష్కారం అవుతాయని, గతంలో కూడా వేతనాలు పోరాడితేనే పెరిగాయన్నారు. కాబట్టి భవిష్య త్తులోనూ పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమాల్లో జహీరాబాద్‌లో సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి, యూనియన్ గౌరవాధ్యక్షులు ఎస్ మహిపాల్, యూనియన్ ప్రధాన కార్యదర్శి ఎలీషా నాయకులు పవన్, ముస్తఫా, అఖిల్, కృష్ణ, పటాన్‌చెరులో సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు బి.నాగేశ్వరరావు, హాస్పిటల్ వర్కర్లు స్వామి, రవి, గోపాల్ ఇతర వర్కర్లు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌తోనే సామాజిక న్యాయం సాధ్యం

- నీలం మధు ముదిరాజ్
- శంకర్‌పల్లిలో ముదిరాజ్ సంక్షేమ భవనం ప్రారంభం
- పండగ సాయన్న, కిచ్చన్నపల్లి రవీందర్ ముదిరాజ్ విగ్రహాల ఆవిష్కరణ



నవతెలంగాణ-పటాన్‌చెరు

సామాజిక న్యాయం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని మెదక్ పార్లమెంట్ కంటెస్టెడ్ కాంగ్రెస్ పార్టీ క్యాండిడేట్ నీలం మధు ముదిరాజ్ అన్నారు. శంకర్‌పల్లి మున్సిపాల్టీలో గురువారం జరిగిన ముదిరాజ్ సంక్షేమ భవన ప్రారంభోత్సవ కార్యక్రమానికి మక్తల్ ఎమ్మెల్యే శ్రీహరి ముదిరాజ్‌తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా నీలం మధు ముదిరాజ్ మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ముదిరాజులకు పెద్దపీట వేసి ముదిరాజ్ జాతి సంక్షేమానికి కృషి చేస్తున్నదన్నారు. గత ఎన్నికల్లో కొన్ని పార్టీలు ముదిరాజులను విస్మరిస్తే కాంగ్రెస్ పార్టీ ముదిరాజులకు టికెట్లు ఇచ్చి గుర్తింపునిచ్చిందని కొనియాడారు. అసెంబ్లీలో ముదిరాజులకు అవకాశం కల్పించడమే కాకుండా స్థానిక సంస్థలలో మన ప్రాతినిధ్యం పెరిగేందుకు బీసీ కులగణనను ప్రారంభించారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో సంగారెడ్డి జిల్లా ముదిరాజ్ సంఘం అధ్యక్షులు పులిమామిడి రాజు, శంకర్పల్లి మండలాధ్యక్షుడు తలారి మైసయ్య అందే బాబయ్య, డాక్టర్ మద్దెల సంతోష్, రావులపల్లి నారాయణ, శ్రీకాంత్,నరేష్,జంగయ్య, రాములు, మన్నే వెంకటేశ్, లింగం తదితరులు పాల్గొన్నారు.

సంగారెడ్డిని ఐటీ హబ్‌గా అభివృద్ధి చేయాలి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి జయరాజు
- పార్టీ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని పిలుపు



నవతెలంగాణ-సంగారెడ్డి

రాష్ట్ర ప్రభుత్వం సంగారెడిని ఐటీ హబ్‌గా అభివృద్ధి చేయాలని సీపీఐ(ఎం) కార్యదర్శి గొల్లపల్లి జయరాజు ప్రభుత్వాన్ని కోరారు. పార్టీ రాష్ట్ర 4వ మహాసభల విజయవంతం కోసం సంగారెడ్డి జిల్లా కేంద్రంలో గురువారం విరాళాలు సేకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జనవరి 25 నుంచి 28 వరకు సంగారెడ్డి జిల్లా కేంద్రంలో మహాసభలు జరుగుతున్నట్టు చెప్పారు. అందరూ సహకరించి విజయవంతం చేయాలని కోరారు. సంగారెడ్డి అన్ని విధాలుగా విస్తరిస్తున్నా.. ఐటి హబ్ లేకపోవటంతో వెనుక పడిందన్నారు. సంగారెడ్డి అభివృద్ధికి నిధులు కేటాయించాలన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) నాయకులు నర్సిములు, కృష్ణ,అశోక్,మేష్ గౌడ్, మహేష్, దత్తు సాయిలు తదితరులు పాల్గొన్నారు.

రైతాంగ సమస్యలు పరిష్కరించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం

- తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి మూడ్ శోభన్



నవతెలంగాణ-మెదక్ టౌన్

రాష్ట్రంలో రైతాంగానికి ఎన్నికల మ్యానిఫెస్టోలో ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి మూడ్ శోభన్ అన్నారు. మెదక్ జిల్లా కేంద్రంలోని కెవల్ కిసాన్ భవన్‌లో జిల్లా ముఖ్య కార్యకర్తల సమావేశం సంఘం జిల్లా కార్యదర్శి చింతల గౌరయ్య అధ్యక్షతన జరిగింది. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం పట్ల రైతాంగంలో వ్యతిరేకత ప్రారంభమైందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన రూ.2లక్షల రుణమాఫీ పూర్తిగా అమలు కాలేదన్నారు. పంట రుణాలు 2024-25 వానాకాలానికి రూ.81,477 కోట్లు ప్రణాళిక రూపొందించి నేటి వరకు 6 లక్షల మందికి రూ.10 వేల కోట్లు మాత్రమే రుణ పంపిణీ చేశారన్నారు. రిజర్వుబ్యాంకు ఆదేశాల ప్రకారం 18 శాతం ఇవ్వాల్సిన పంట రుణాలు 10 శాతం మాత్రమే ఇస్తున్నారని, రైతులు వ్యవసాయ తరుణంలో ప్రైవేట్ రుణాలపై ఆధారపడి అధిక వడ్డీలు చెల్లిస్తున్నారని వాపోయారు. రుణ ప్రణాళికను ప్రకటించి బ్యాంకులు రైతులకు స్కేల్ ఆఫ్ ఫైనాన్స్ ప్రకారం రుణాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. వానాకాలం రైతు భరోసాను ఎగవేసే ప్రయత్నం చేస్తున్నదని, రైతు భరోసాను యాసంగితో కలిపి వెంటనే రైతులకు చెల్లించాలి డిమాండ్ చేశారు. ధరణిలోని లోపాలను ప్రభుత్వం ఏర్పడి 11 నెలలు గడుస్తున్నప్పటికీ పరిష్కారం కాకపోవడంతో రైతులు తీవ్ర ఆందోళన చెందుతున్నారన్నారు. కాలయాపనను నివారించి భూ సమస్యలను తక్షణమే పరిష్కరించే దిశగా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని కోరారు. ప్రకృతి వైపరీత్యాల వల్ల రాష్ట్రంలో ఏటా 6 లక్షల ఎకరాల్లో పంటలు దెబ్బతింటున్నాయని, ప్రభుత్వం రైతాంగానికి ఉపయోగపడే విధంగా పంటల బీమా పథకాన్ని రూపొందించాలి అన్నారు. దొడ్డు వడ్లకు కూడా బోనస్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. వడ్ల కొనుగోలు కేంద్రాలలో అకాల వర్షానికి ధాన్యం కొట్టుకు పోతుందన్నారు. దీంతో రైతాంగానికి తీవ్ర నష్టం జరుగుతుందన్నారు. పత్తి కొనుగోలు కేంద్రాలను సిసిఐ పెంచాలని, తేమ పేరుతో రైతాంగానికి నష్టం చేయవద్దన్నారు. కౌలు రైతులకు ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయాలని కోరారు. ఈ సమావేశంలో తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి చింతల గౌరయ్య, నాయకులు బి రాములు, డి నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

పరిస్థితులకనుగుణంగా సైన్స్ పరిశోధన ఉండాలి

- రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్
- 52వ సైన్స్‌ఫెయిర్‌ను ప్రారంభించిన మంత్రి పొన్నం ప్రభాకర్, ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య, జిల్లా కలెక్టర్ మను చౌదరి



నవతెలంగాణ-సిద్ధిపేట

ఎక్కువ ఇన్నోవేషన్ తో...మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా... భద్రతగా, ఆరోగ్యపరమైన సైన్స్ పరిశోధన ఉండాలని రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ విద్యార్థులకు సూచించారు. జిల్లా విద్యా శాఖ ఆధ్వర్యంలో సిద్దిపేట బాలికల ఉన్నత పాఠశాల డా,, అబ్దుల్ కలాం ఆజాద్ ప్రాంగణంలో జిల్లా స్థాయి ఇన్ స్పైర్, వైజ్ఞానిక ప్రదర్శన- 2024 (52వ బాలల వైజ్ఞానిక ప్రదర్శన)ను ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య జిల్లా కలెక్టర్ మను చౌదరితో కలిసి మంత్రి ప్రారంభించారు. విద్యార్థులు ప్రదర్శించిన ప్రాజెక్టులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 3 సంవత్సరాలుగా తెలంగాణలో సైన్స్ ఫెయిర్‌లో సిద్దిపేట ప్రథమ స్థానంలో ఉందని, గతంలో 1500 ప్రాజెక్టులు ఉంటే ఈసారి 1733 ప్రాజెక్టులు ఉన్నాయని, ఈసారి ఇంకా ఎక్కువ ప్రాజెక్టులు ఎంపికై తెలంగాణలో ప్రథమ స్థానంలోనే కొనసాగించాలని, ఇందుకు డిఈవో అధ్యాపక బృందం విద్యార్థులకు సహకరించాలని సూచించారు. మీ ప్రయోగాల్లో ఆరోగ్యానికి అత్యంత ప్రాధాన్యం ఇస్తూ, వ్యవసాయం దేశానికి వెన్నుముఖ, సాంకేతిక విప్లవం ద్వారా అనేక పనిముట్లు వచ్చాయని, టెక్నాలజీ, పనిముట్లు లేకపోతే ఇంత పంట ఉత్పత్తి అయ్యేదా అని అన్నారు. భూసార పరీక్షలు చేసి ఎన్ని నీళ్లు అవసరమో అన్ని మాత్రమే ఇజ్రాయేల్‌లో పంటలకు ఇస్తున్నారని, ఇక్కడ కూడా అలాంటి కార్యక్రమాలు చేపట్టాలన్నారు. ప్రకృతి పరంగా ఎండ, వాన, చలి సరైన విధంగా వస్తేనే మనమంతా ఆరోగ్యంగా ఉంటామన్నారు. జ్ఞాన సంపదను పిల్లలకు పంచాలని ఉపాధ్యాయులకు సూచించారు. కాస్మొటిక్, మెస్ చార్జీలు పెంచామన్నారు. రాష్ట్రంలో ఎక్కడైన విద్యార్థులు అస్వస్థతకు గురైన సంఘటనలు జరిగితే సిబ్బంది బాధ్యత వహించాల్సి వస్తుందని హెచ్చరించారు.

క్రమశిక్షణ పాటించాలి...

ఉపాధ్యాయులే క్రమశిక్షణ పాటించకుంటే ఎలా అని, అందరూ క్రమ శిక్షణ పాటించాలి, మనం పిల్లలకు మార్గదర్శకత్వంగా ఉండాలని మంత్రి తెలిపారు. మంత్రి ప్రసంగిస్తున్న సమయంలో ఎవరో వెనకాల మాట్లాడడంతో కొంత అసహనానికి గురయ్యారు.

ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ తరచుగా పాఠశాలలను తనిఖీలు చేయడం సంతోషమని, మంత్రి పొన్నం ప్రభాకర్ కూడా తరచుగా తనిఖీలు చేయాలన్నారు.

జిల్లా కలెక్టర్ మను చౌదరి మాట్లాడుతూ ప్రతి అంశాన్ని విద్యార్థులు తెలుసుకోవాలని సూచించారు. డీఈవో శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ గత రెండు సంవత్సరాలుగా రాష్ట్రంలో సిద్దిపేట జిల్లా ప్రథమ స్థానంలో ఉందని, ప్రాజెక్టుల ఎంపికలలో కూడా ముందంజలో ఉందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సైన్స్ అధికారి కల్లేపల్లి శ్రీనివాస్, కాంగ్రెస్ ఇన్చార్జి పూజల హరికృష్ణ, వార్డు కౌన్సిలర్ పూర్ణిమ ఎల్లం యాదవ్, ఉపాధ్యాయ సంఘాల అధ్యక్ష, కార్యదర్శులు, తదితరులు పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేత

నవతెలంగాణ-కల్హేర్



మండల కేంద్రమైన నిజాంపేట గ్రామానికి చెందిన రాములుకు రూ.13,500, మహమ్మద్ మజీద్‌కు రూ.11,000 ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను నారాయణఖేడ్ మాజీ ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్‌రెడ్డి బీఆర్ఎస్ కార్యాలయంలో గురువారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అనారోగ్యంతో ఆసుపత్రిలో చికిత్స పొందిన నిరుపేద కుటుంబాలకు సీఎంఆర్ఎఫ్ ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. అర్హులైన ప్రతీ ఒక్కరు ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ జెడ్పీటీసీ లక్ష్మీబాయి రవీందర్ నాయక్, మండల సర్పంచ్ల ఫోరం మాజీ అధ్యక్షులు జగదీశ్వర్ చారి, మాజీ సర్పంచ్ రాజు, బీఆర్ఎస్వీ నియోజకవర్గ అధ్యక్షులు అంజా గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

మాలల సింహగర్జన వాల్‌పోస్టర్ ఆవిష్కరించిన చెన్నూరు ఎమ్మెల్యే

నవతెలంగాణ-సంగారెడ్డి



డిసెంబర్ ఒకటిన జరగబోయే మాలల సింహగర్జనకు సంబంధించి సంగారెడ్డి మాల జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ప్రచురించిన వాల్ పోస్టర్‌ను హైదరాబాదులో చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి చేతుల మీదుగా గురువారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. మాలల ఆత్మ గౌరవాన్ని ఈ సమాజానికి చాటి చెప్పాలన్నారు. ఈ మాలల సింహగర్జనకు అన్ని జిల్లాల నుంచి మాలలు పెద్ద సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ అంబేద్కర్ సేవా సమితి రాష్ట్ర అధ్యక్షులు కొండాపురం జగన్, సంగారెడ్డి డివిజన్ అధ్యక్షులు బైండ్ల అశోక్ కుమార్, జిల్లా నాయకులు పంబాల దుర్గాప్రసాద్, మన్నె సాగర్,సురేష్, ప్రమోద్,పురుషోత్తం, ఉదయ్,వెంకటేష్, తరుణ్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి

నవతెలంగాణ-జోగిపేట



విద్యార్థులపై హాస్టల్ నిర్వాహకులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని జోగిపేట ఆర్డీవో పాండు సూచించారు. జోగిపేటలోని మైనార్టీ గురుకుల పాఠశాల, కళాశాలను గురువారం పరిశీలించారు. హాస్టల్లో పారిశుధ్యం, భోజనశాలను పరిశీలించారు. నాణ్యమైన భోజనం పెడుతున్నారా అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు రుచికరమైన నాణ్యమైన భోజనాన్ని పెట్టాలని సూచించారు. చలికాలం విద్యార్థులు ఇబ్బందులు పడకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.

అయ్యప్ప పూజలో ఎమ్మెల్యే సునీత రెడ్డి



నవతెలంగాణ-జిన్నారం

మండలంలోని కొడకంచి గ్రామంలో గురువారం నిర్వహించిన అయ్యప్ప స్వామి పూజ కార్యక్రమానికి నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి, జిన్నారం మండల మాజీ జెడ్పీటీసీ కొలను బాల్‌రెడ్డి తదితరులు హాజరై ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో కొడకంచి మాజీ సర్పంచ్ శివరాజ్, బీఆర్ఎస్ మండలాధ్యక్షులు నాయీ కోటి రాజేష్, కొడకంచి ఆదినారాయణ స్వామి ఆలయ ట్రస్టీ ఫౌండర్ చైర్మెన్ అల్లాని రామాజీరావు తదితరులు పాల్గొన్నారు.

జాతీయస్థాయి ఈతల పోటీలకు భారతీయ విద్యాభవన్స్ విద్యార్థులు

నవతెలంగాణ-రామచంద్రాపురం



ఎస్జీఎఫ్ఐ 68వ జాతీయస్థాయి ఈతల పోటీలకు రామచంద్రాపురంలోని భేల్‌లో గల భారతీయ విద్యా భవన్స్ పబ్లిక్ స్కూల్ విద్యార్థులు పయనమయ్యారు. అక్టోబర్‌లో జరిగిన రాష్ట్రస్థాయి ఈతల పోటీల్లో భవన్స్ విద్యార్థులు ఆలియా ఫాతిమా, రితిక సాహితీ, శుభాంగ్‌లు ప్రతిభ కనబరిచారు. గుజరాత్‌లోని రాజ్‌కోట్‌లో నవంబర్ 26 నుండి డిసెంబర్ 1 వరకు జరిగే జాతీయ స్థాయి ఈతల పోటీల్లో పాల్గొనేందుకు విద్యార్థులు పయనమయ్యారు.భారతీయ విద్యా భవన్స్ పబ్లిక్ స్కూల్స్ చైర్మన్ గోపాలకృష్ణ, ప్రిన్సిపల్ ఉమా శాస్త్రి, వైస్ ప్రిన్సిపల్ శ్రీవాణి, హెడ్ మిస్సెస్ భాను నిర్మల విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేశారు.

ఖలీల్‌పూర్‌లో చెరుకు తోట దగ్ధం



నవతెలంగాణ-న్యాల్‌కల్

కోతకు వచ్చిన చెరకు తోటలో ఒక్కసారిగా మంటలు చెలరేగి దగ్ధమైన ఘటన మండలంలోని ఖలీల్‌పూర్ శివారులో బుధవారం జరిగింది. బాధిత రైతు తెలిపిన వివరాల ప్రకారం.. ఖలీల్‌పూర్ గ్రామానికి చెందిన రైతు సంగన్న తన వ్యవసాయ పొలంలో చెరకు పంట సాగు చేస్తున్నాడు. అయితే కోతకు వచ్చిన చెరుకు పంటలో గురువారం ఒక్కసారిగామంటలు చెలరేగి పూర్తిగా కాలిపోయింది. డిప్పు పరికరాలు, 4 ఎకరాల చెరుకు తోట దగ్ధమైందని బాధిత రైతు వాపోయాడు.అగ్నిమాపక సిబ్బంది వచ్చి మంటలు ఆర్పించారు. ప్రభుత్వమే తనను ఆదుకోవాలని బాధిత రైతు విజ్ఞప్తి చేస్తున్నాడు.

జోగిపేటలో ఘనంగా ఎన్సీసీ దినోత్సవం

నవతెలంగాణ-జోగిపేట



ఎన్సీసీ దినోత్సవం సందర్భంగా గురువారం జోగిపేట ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు నరేష్ కుమార్ అధ్యక్షతన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మండల విద్యాధికారి కృష్ణ హాజరయ్యారు. పూర్వ ఎన్సిసి ఆఫీసర్‌గా 26 ఏండ్లు సేవలు అందించిన స్థానిక పాఠశాల తెలుగు భాష ఉపాధ్యాయులు మానయ్య మాట్లాడుతూ.. ఎన్సిసి విశిష్టతను తెలియజేస్తూ ఆర్మీ తర్వాత సెకండ్ లైన్ ఎన్సిసి వారే అని, ఎల్లప్పుడూ దేశ రక్షణలో ముందుండాలని అభిలాషించారు. ఎన్సిసి విశిష్టమైన సేవలు అందించిన మానయ్య, నరోత్తం, పిడి విబి శ్రీనివాసులను ఘనంగా శాలువాతో సన్మానించారు. ఎన్సిసి దినోత్సవం సందర్భంగా నిర్వహించిన పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను ప్రదానం చేశారు.

యూటీఎఫ్ మండలాధ్యక్షురాలిగా నిరూప రాణి





నవతెలంగాణ-మునిపల్లి

టీఎస్‌యూటీఎఫ్ మండలాధ్యక్షురాలిగా నిరూప రాణి(జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మేళా సంఘం), ప్రధాన కార్యదర్శిగా డి మునేష్(మండల ప్రాథమికోన్నత పాఠశాల లోనికుర్దు) ఎన్నికయ్యారు. మండల కేంద్రమైన మునిపల్లి ఆదర్శ పాఠశాలలో గురువారం జరిగిన ఈ ఎన్నికల్లో సంఘం సభ్యులుగా దుర్గయ్య(మండల ప్రాథమిక పాఠశాల మునిపల్లి హరిజనవాడ), ప్రగతి(జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కంకోలు), రమేష్ (మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల అంతారం)లు ఎన్నికైనట్టు ఎన్నికల అధికారి జిల్లా టీఎస్ యూటీఎఫ్ ప్రధాన కార్యదర్శి సాయిలు తెలిపారు. ఈ కార్యక్రమంలో యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి అనురాధ తదితరులు పాల్గొన్నారు.



మండల పరిషత్ ఏర్పాటుకు ఆదేశాలు జారీ

నవతెలంగాణ-చౌటకూర్

జిల్లాలోని చౌటకూర్ మండల ప్రజా పరిషత్ కార్యాలయం ఏర్పాటు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం గెజిట్ విడుదల చేసింది. ఈ నేపథ్యంలో మండల కార్యాలయం కోసం తాత్కాలిక భవనాన్ని ఉమ్మడి పుల్కల్ మండల ఎంపీడీవో ఆనంద్ మేరీ గురువారం పరిశీలించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ చౌటకూర్ మండలాధ్యక్షులు నత్తి దశరథ్, వర్కల రమేష్, ప్రధాన కార్యదర్శి ఆగమయ్య, మండల మైనార్టీ సెల్ అధ్యక్షులు ఖైసర్, బీసీ సెల్ అధ్యక్షులు కృష్ణ,గోవర్ధన్, పంతులు శ్రీనివాస్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

గుర్తు తెలియని వృద్ధురాలు మృతి



నవతెలంగాణ-సంగారెడ్డి

సంగారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రి క్యాంటీన్ దగ్గర ఓ గుర్తు తెలియని వృద్ధ మహిళ గురువారం స్పృహ తప్పి పడిపోయింది. గమనించిన వార్డ్ బాయ్ శ్రవణ్‌గౌడ్ వెంటనే ఆమెను ఆసుపత్రి లోపలికి తీసుకెళ్లి.. డ్యూటీ డాక్టర్‌కు చూపించాడు. కాగా ఆమె అప్పటికే మృతి చెందినట్టు డాక్టర్ నిర్ధారించారు. ఆమె వయస్సు అందాదా 50 నుంచి 60 ఏండ్ల వరకు ఉంటుందని పోలీసులు తెలిపారు. మృతదేహాన్ని మార్చురీలో ఉంచినట్టు తెలిపారు. కాగా ఆమె కుడికాలుకు గాయమైనట్టు ఉన్నదని పోలీసులు తెలిపారు. ఏదో వ్యాధితో ఆసుపత్రికి వచ్చిన ఆమె.. ఇక్కడే ఉండి యాచిస్తూ హాస్పిటల్ ఎదురుగా ఉన్న షట్టర్ల ముందు పడుకునేదని చెప్పారు. సదరు మహిళ గురించి ఏదైనా సమాచారం తెలిస్తే.. పోలీస్ స్టేషన్ నెంబర్ 0845527633, ఇన్‌స్పెక్టర్ 87126 56718కు సమాచారం అందించాలని పట్టణ ఇన్‌స్పెక్టర్ తెలిపారు.

మహాత్మా జ్యోతిరావుపూలేకు ఘన నివాళ్లు

మహాత్మా జ్యోతిరావు పూలే వర్ధంతి కార్యక్రమాలను జిలా వ్యాప్తంగా గురువారం ఘనంగా చేపట్టారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళ్లర్పించారు.















నవతెలంగాణ-సంగారెడ్డి

స్థానికంగా గల పూలే విగ్రహానికి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. మహాత్మా జ్యోతిరావు పూలే సామాజిక అసమానతల మీద అలుపెరుగని పోరాటం చేశారని, అణగారిన వర్గాల విద్యాభివృద్ధి కోసం కృషి చేసిన గొప్ప సంఘసంస్కర్త అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో వెంకటేశ్వర్లు, విఠల్, శ్రవణ్‌రెడ్డి, షకీల్ తదితరులు పాల్గొన్నారు.

సంగారెడ్డి జిల్లా కేంద్రంలో ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం జిల్లా అధ్యక్షులు పంబల్లా దుర్గాప్రసాద్ ఆధ్వర్యంలో మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహానికి పూలమాలవేసి ఘన నివాళి అర్పించారు. జ్యోతిరావు పూలే సామాజిక విప్లవ యోధుడని, అణగారిన వర్గాల ఆశాజ్యోతి, బడుగు బలహీన వర్గా బాంధవుడు అంటూ కొనియాడారు. ఈ కార్యక్రమంలో దళిత సీనియర్ నాయకులు అనంతయ్య, కనకయ్య, ఎక్స్ ఎంపీపీ అశోక్‌కుమార్, ఎంపీటీసీ నంద కిషోర్, జిల్లా ప్రధాన కార్యదర్శి ప్రవీణ్, ఉదయ్, పురుషోత్తం, ప్రమోద్, లక్ష్మణ్, సత్యం తదితరులు పాల్గొన్నారు.

పటాన్‌చెరు : సమన్యాయ సత్యశోధకుడు జ్యోతిరావు పూలే అని మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ కంటెస్టెడ్ క్యాండిడేట్ నీలం మధు ముదిరాజ్‌అన్నారు.గురువారం జ్యోతిరావు పూలే వర్ధంతి పురస్కరించుకుని మండలంలోని చిట్కుల్‌లో గల నీలం మధు ముదిరాజ్ తన స్వగృహంలో పూలే చిత్రపటానికి పూలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. అంటరానితనం, కులవ్యవస్థ నిర్మూలనతో పాటు విద్య, మహిళోద్ధరణకు కృషి చేసిన గొప్ప వ్యక్తి పూలే అని కొనియాడారు. ఆయన దిగువ కులాల ప్రజలకు సమాన హక్కులను పొందటానికి సత్యశోధక్ సమాజ్ (సొసైటీ ఆఫ్ సీకర్స్ ఆఫ్ ట్రూత్)ను ఏర్పాటు చేసినట్టు గుర్తు చేశారు. ఆయన ఆశయాలకు అనుగుణంగా నడవాలని పిలుపునిచ్చారు. పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సదాశివపేట : స్థానిక సదాశివపేట పట్టణ బస్టాండ్ వద్ద గల మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహానికి మున్సిపల్ వైస్ చైర్మెన్ చింతా గోపాల్ పూలమాల వేసి నివాళ్లర్పించారు. జ్యోతిరావు పూలే బడుగు, బలహీన వర్గాల, ఆత్మగౌరవం, అభ్యున్నతి కోసం కృషి చేసిన మహనీయుడని కొనియాడారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మునిపల్లి సీనియర్ నాయకుడు పైతర సాయికుమార్, మున్సిపల్ కౌన్సిలర్ చౌదరి ప్రకాష్, బీఆర్ఎస్ నాయకులు సత్యం గౌడ్, కొత్త గొల్ల సోమశేఖర్ యాదవ్, బీసీ సంఘం పట్టణ నాయకుడు జావిద్, డాకూరు అశోక్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జ్యోతిరావుపూలే వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్థిక శాస్త్ర అధ్యాపకుడు మురళీకృష్ణ మాట్లాడుతూ.. నేటి యువత, విద్యార్థులు జ్యోతిరావుపూలే జీవితాన్ని ఆదర్శంగా తీసుకొని ముందుకు నడవాలన్నారు. సమాజంలోని అణగారిన వర్గాల హక్కుల కోసం ఆయన చేసిన సేవలను గుర్తు చేశారు. సంఘ సేవకుడిగా సామాజిక తత్వవేత్తగా,మహిళా విద్యకు మార్గదర్శకుడిగా, పేరుగాంచిన పూలేను డా.బి.ఆర్ అంబేద్కర్ తన గురువుగా ప్రకటించుకున్నట్టు చెప్పారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ ప్రొఫెసర్‌శకుంతల,సర్వయ్య, సావిద్య హిస్టరీ లెక్చరర్, నాన్‌టీచింగ్ స్టాఫ్ తదితరులు పాల్గొన్నారు.

విస్డం రైసింగ్ ఫౌండేషన్ సభ్యులు జ్యోతిరావుపూలే విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళ్లర్పించారు. ఈ సందర్భంగా విస్డం రైసింగ్ సభ్యులు మాట్లాడుతూ.. జ్యోతిరావుపూలే అణగారిన వర్గాల అభ్యున్నతికి, మహిళల విద్యకోసం చేసిన కృషి మరవలేమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో విస్డం రైసింగ్ సభ్యులు,ఎల్లేష్, సుభాష్, అరవింద రావు, శ్రీనివాస్, అరుణ్,రాజు తదితరులు పాల్గొన్నారు.

భవిత జూనియర్ కళాశాల ఆవరణంలో జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా డీవైఎఫ్ఐ సంగారెడ్డి జిల్లా కార్యదర్శి అనిల్, భవిత జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ బాలరాజ్ మాట్లాడుతూ.. పూలే మహాత్ముని ఆశయాలు, కన్న కలలను సహకారం చేయడం కోసం కృషి చేయాల న్నారు. అందరికీ విద్య సమానత్వం అందాలని ఆయన ఆకాంక్షించినట్టు గుర్తు చేశారు. అణగారిన వర్గాల ప్రజలకు విద్య అందినప్పుడే ఈ దేశంలో కులవర్గ భేదాలు తొలగిపోతాయని.. వాటిని రూపుమాపడం కోసం పూలే అనేక పోరాటాలు చేశాడ న్నారు. అలాంటిది నేడు అదేవిధంగా ఈ దేశంలో ఎస్సీ, ఎస్టీ వర్గాల ప్రజలకు విద్య దూరం చేసే కుట్ర జరుగుతుందని అందులో భాగంగానే ప్రైవేటు యూనివర్సిటీలను ఈ రాష్ట్రం లో నెలకొల్పుతున్నారన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ విద్యార్థుల రియంబర్స్మెంట్, స్కాలర్షిప్స్ విడుదల చేయకుండా విద్యా ర్థులను విద్యకు దూరం చేయాలని ప్రభుత్వాలు కుట్రలు చేస్తునాయని ఆరోపించారు. విద్యారంగంపై జరు గుతున్న ఇలాంటి ఘటనల పట్ల విద్యార్థులు అప్రమత్తంగా ఉండి ప్రతిఘటించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో కళా శాల డైరెక్టర్లు మధుకర్ రెడ్డి, రాజు తదితరులు పాల్గొన్నారు.

మెరుగైన వసతుల కల్పనకు చర్యలు

- జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి
- హాస్టల్లో పారిశుధ్య నిర్వహణకు ప్రాధాన్యత
- ఇంద్రేశం, ఐనోల్ బీసీ గురుకులం బాలురు, బాలికల పాఠశాలలో ఆకస్మిక తనిఖీలు

నవతెలంగాణ-పటాన్‌చెరు



సంక్షేమ వసతి గృహాలు, గురుకుల పాఠశాలల్లో మెరుగైన వసతుల కల్పనకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్టు జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి తెలిపారు. మండల పరిధిలోని ఇంద్రేశం, ఐనోల్‌లో ఉన్న బీసీ బాలురు, బాలికల గురుకుల పాఠశాలను గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థులకు కల్పిస్తున్న వసతులు, భోజనం, కిచెన్ షెడ్డు డైనింగ్ హాలు, స్టోర్ రూమ్, మూత్రశాలలు, మరుగుదొడ్లు, డిజిటల్ క్లాసుల వినియోగం తదితర వాటిని పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. పారిశుధ్య నిర్వహణ చేపట్టడంతో పాటు పాఠశాలలో విద్యార్థులకు మెరుగైన వసతులు కల్పించాలని అధికారులను ఆదేశించారు. మరుగుదొడ్ల కిటికీలు డోర్‌లకు అవసరమైన మరమ్మతులు వెంటనే చేపట్టాలని పాఠశాల ప్రిన్సిపల్‌ను ఆదేశించారు. భవనం యజమానితో మాట్లాడి పాఠశాలలో విద్యార్థులకు అవసరమైన అన్ని మౌలిక వసతులు కల్పించాలన్నారు. జిల్లాలోని అన్ని కస్తూర్బా పాఠశాలలు, సంక్షేమ వసతి గృహాలు, సంక్షేమ గురుకుల పాఠశాలలో ప్రత్యేక అధికారులు ఎంపీడీవోలు, తహసీల్దార్లు ఎంఈవోలు జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో ప్రత్యేకత నిఘాలు చేపడుతున్నట్టు తెలిపారు. విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనమందేల చూడడంతో పాటు పాఠశాలల్లో మౌలిక వసతుల మెరుగు కోసం చర్యలు చేపట్టినట్లు కలెక్టర్ చెప్పారు. అధికారులు వారిస్థాయిలో జరిగే మరమత్తు పనులను ఆయా భవనాల యజమానులతో మాట్లాడి వెంటనే చేపట్టాలనిఆదేశించారు.ఈ కార్యక్రమంలో డీసీఓ కిరణ్ కుమార్, తహసీల్దార్ రంగారావు, వసతిగృహ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

మత్స్యకారుల అభివృద్ధికి కృషి

నీలం మధు ముదిరాజ్

నవతెలంగాణ-జిన్నారం



మత్స్యకారుల అభివృద్ధికి నిరంతర కృషి కొనసాగిస్తామని మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ కంటెస్టెడ్ క్యాండిడేట్ నీలం మధు ముదిరాజ్ అన్నారు. జిన్నారం మండలం ఊట్ల గ్రామంలో జిల్లా మత్స్యశాఖ డైరెక్టర్ సుంకరబోయిన మహేష్ నేతృత్వంలో మత్స్య సంఘం భవన ప్రారంభోత్సవం, సత్యనారాయణ వ్రతం, కార్తీక మాస వన భోజనాల్లో మాజీ ఎంపీపీ అధ్యక్షులు దమ్మగౌని రవీందర్ గౌడ్, మాజీ ఉపాధ్యక్షులు గంగు రమేష్, బ్లాక్ కాంగ్రెస్, జిన్నారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దాసరి శ్రీకాంత్ రెడ్డి, వడ్డే కృష్ణ, మాజీ సర్పంచులు జింకల శివరాజ్, వెంకట్రామిరెడ్డి, ఎంపీ మాణిక్యరావు లతో కలిసి నీలం మధు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం కులవృత్తుల సంక్షేమానికి కృషి చేస్తున్నదన్నారు. మత్స్యకారుల ఉపాధిలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం చెరువుల్లో చేపల పెంపకానికి చేప పిల్లల పంపిణీ ప్రక్రియను విస్తృతంగా చేపట్టిందన్నారు. కార్తీక మాసం సందర్భంగా శివ కేశవులని పూజిస్తూ ఏర్పాటు చేసిన వన బోజనాలలో పాల్గొనడం ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు పులిమామిడి రాజు, జిన్నారం మాజీ ఎంపీపీ రవీందర్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వడ్డే కృష్ణ, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీకాంత్ రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ గంగు రమేష్, కాంగ్రెస్ నాయకులు ప్రతినిధులు పాల్గొన్నారు.

మిషన్ భగీరథ కార్మికులతో అధికారుల చర్చలు



నవతెలంగాణ-న్యాల్‌కల్

పెండింగ్ వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేస్తూ రాఘవపూర్ మిషన్ భగీరథ ఫిల్టర్ వద్ద కార్మికులు గత కొన్ని రోజులుగా కార్మికులు ఆందోళన చేస్తున్న విషయమే. అయితే కార్మికుల ధర్నాతో ఝరాసంఘం, న్యాల్‌కల్ మండల ప్రజలకు మిషన్ భగీరథ నీరు నిలిచిపోయాయి. దాంతో మండల ఇంచార్జ్ తహసీల్దార్ రాజిరెడ్డి, మిషన్ భగీరథ డిఈ నాగేందర్ గురువారం ఆందోళన వద్దకు వెళ్లి కార్మికులతో చర్చించారు. కార్మికులతో డీఈ నాగేందర్ మాట్లాడుతూ.. రెండు నెలలకు సంబంధించిన మొత్తంలో రూ.5 లక్షల జీతాలు చెల్లిస్తామని..మిగతా వాటిని 15 రోజుల్లో చెల్లించేలా చూస్తామ న్నారు. వెంటనే ధర్నా విరమించుకోవాలని కార్మికులకు సూచించారు. అయితే మొత్తం వేతనాలను చెల్లించాలని కార్మికులు స్పష్టం చేశారు. అప్పటివరకు ధర్నా విరమించేది లేదని చెప్పారు. చర్చించిన వారిలో ఏఈ అనిల్ కుమార్, ఆర్ఐ శ్యామ్‌రావు,కార్మికులు ఉన్నారు.

సౌత్‌జోన్ పోటీలకు గీతం కబడ్డీ జట్టు



నవతెలంగాణ-పటాన్‌చెరు

ప్రతిష్టాత్మకమైన దక్షిణ భారత అంతర్ విశ్వవిద్యాలయ 'కబడ్డీ మహిళా ఛాంపియన్ షిప్ 2024-25'లో గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం బాలికల జట్టు ప్రాతినిధ్యం వహిస్తున్నట్టు క్రీడల డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ ఎం.నారాయణరావు చౌదరి గురువారం వెల్లడించారు. ఈ ఛాంపియన్ షిప్ తమిళనాడులోని కరైకుడిలోని అలగప్ప విశ్వవిద్యాలయంలో నవంబర్ 29 నుంచి డిసెంబర్ 2వ తేదీ వరకు జరుగుతుందన్నారు. ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్న ఈ పోటీలను భారతీయ విశ్వవిద్యాలయాల అసోసియేషన్, అలగప్ప విశ్వవిద్యాలయంలోని ఫిజికల్ ఎడ్యుకేషన్ డైరెక్టరేట్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నారని తెలియజేశారు. గీతం కబడ్డీ జట్టు విశాఖపట్నం, హైదరాబాదు, బెంగళూరులో ఉన్న మూడు ప్రాంగణాల నుంచి వచ్చిన ప్రతిభావంతులైన అథ్లెట్ల యొక్క శక్తివంతమైన సమష్టి శక్తిగా డాక్టర్ నారాయణరావు అభివర్ణించారు. కఠినమైన ఎంపిక ప్రక్రియను అనుసరించి, జట్టు సభ్యులు తమ నైపుణ్యాలను, పోటీతత్వాన్ని ప్రాంతీయ వేదికపై ప్రదర్శించడానికి ఎంపిక చేశామన్నారు. విద్యార్థుల్లో క్రీడలు, శారీరక దారుఢ్యాన్ని ప్రోత్సహించడంలో గీతం నిబద్ధతకు ఇది నిదర్శనమన్నారు. టోర్నమెంటు కోసం సన్నాహకంగా గీతం ఉన్నతాధికారులు, స్పోర్ట్స్ డైరెక్టర్ తదితరులు జట్టు సభ్యులకు తమ హృదయ పూర్వక మద్దతు, ప్రోత్సాహాన్ని అందించడమే గాక జట్టు సామర్థ్యాలపై విశ్వాసం వ్యక్తం చేశారు. గీతం జట్టు విజయవంతంగా తిరిగి రావాలని వారంతా ఆకాంక్షించారు.

ఉర్దూ మీడియం ఉపాధ్యాయ ఖాళీ పోస్టులను భర్తీ చేయాలి

నవతెలంగాణ-సంగారెడ్డి



ఉర్దూ మీడియం ఉపాధ్యాయ ఖాళీ పోస్టులను భర్తీ చేయాలని ఎస్‌టీయూటీఎస్ జిల్లా అధ్యక్షులు సయ్యద్ సాబెర్ అలీ ప్రభుత్వాన్ని కోరారు. డీఎస్సీ 2024 ఉర్దూ మీడియంలో భర్తీ కాకుండా మిగిలిన ఖాళీలను మెరిట్ ప్రకారంగా భర్తీ చేయాలని ఉర్దూ మీడియం అభ్యర్థులతో కలిసి టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్‌గౌడ్‌కు గురువారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగాసాబెర్ అలీ మాట్లాడుతూ..రాష్ట్రవ్యాప్తంగా డీఎస్సీ2024లో ఉర్దూ మీడియంలో 1183 పోస్టులను ప్రకటించగా కేవలం 517 పోస్టులు భర్తీ చేయడం జరిగిందన్నారు. 666 ఖాళీలు భర్తీ కాలేదని.. రిజర్వేషన్ అభ్యర్థులు అందుబాటులో లేకపోవడంతో భర్తీ కాలేదన్నారు. కాబట్టి అర్హత కలిగిన అభ్యర్థులతో వాటిని భర్తీ చేయాలన్నారు.ముఖ్యమంత్రి వెంటనే స్పందించి అర్హులైన అభ్యర్థులతోఖాళీ పోస్టులను భర్తీ చేయాలని విజ్ఞప్తి చేశారు.ఉర్దు మీడియం పాఠశాలలను కాపా డాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో ఖలీల్, సమ్రీన్, బషీర్, ఖాజపాషా, 40మంది వరకు ఉర్దూ ట్రైనీ టీచర్స్ పాల్గొన్నారు.

రేపు జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలల బంద్



నవతెలంగాణ-సంగారెడ్డి

సంక్షేమ గురుకులాల్లో ఫుడ్ పాయిజనింగ్ జరిగి విద్యార్థులు మృతి చెందుతున్నా ప్రభుత్వం కనీసం సమీక్ష కూడా నిర్వహించకపోవడాన్ని నిరసిస్తూ రేపు(శనివారం) ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలల బంద్ విజయవంతం చేపట్టనున్నట్టు ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఎర్రోళ్ల మహేష్ తెలిపారు. ఈ మేరకు ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని న్యూ బస్టాండ్ వద్ద గురువారం నిరసన కార్యక్రమం చేపట్టారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలో వరుసగా ఫుడ్ పాయిజన్ ఘటనలు జరుగుతున్నా రాష్ట్ర ప్రభుత్వం స్పందించకపోడం శోచనీయమన్నారు. విద్యార్థులు చనిపోతున్నా అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. పాఠశాలలు, సంక్షేమ వసతి గృహాలు, గురుకులాలు సమస్యలతో సతమతం అవుతున్నాయన్నారు. రక్షణ కరువై, పర్యవేక్షణ లేకుండా పోతున్నాయని వాపోయారు. రాష్ట్రంలో ముఖ్యమైన విద్యారంగానికి మంత్రి లేకుండానే ఏడాది గడిచిపోయిందన్నారు.ఈ సమస్యలపై కనీసం సమీక్ష చేసే పరిస్థితి కూడా రాష్ట్రంలో లేకుండా పోయిందన్నారు. అందు కే ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిరసనగా జిల్లా వ్యాప్తంగా ఈనెల 30న ప్రభుత్వ పాఠశాలల బంద్ నిర్వహిస్తున్నట్టు చెప్పారు. తక్షణమే విద్యాశాఖ, వసతిగృహాలు, గురుకులాలు, కెజిబివి లపై ముఖ్యమంత్రి రివ్యూ చేసి.. సమస్యలు పరిష్కరించాల న్నారు. విద్యాశాఖ మంత్రిని నియమించాలని డిమాండ్ చేశారు. కాగా ఈ బంద్‌ను జయప్రదం చేయాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు, రాజు ,శ్రీశైలం, రవి, నవీన్, శ్రీను,సాయి, కిరణ్ పాల్గొన్నారు.

మత్తుకు దూరంగా ఉంటేనే ఉజ్వల భవిష్యత్..



నవతెలంగాణ-జహీరాబాద్

మత్తుకు దూరంగా ఉంటేనే విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని ఎస్సై-2 శ్రీనివాసరెడ్డి అన్నారు. డ్రగ్స్ నివారణపై అవగాహన సదస్సును ఆచార్య డిగ్రీ కళాశాలలో ఎన్ఎస్ఎస్ యూనిట్స్ 1,2,3,4,5 ఆధ్వర్యంలో గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా శ్రీనివాస్ రెడ్డి హాజరై మాట్లాడుతూ.. యువతీ యువకులు డ్రగ్స్ బారిన పడకుండా ఉండాలని.. మనమే కాకుండా మనతోటి సమాజాన్ని చైతన్యపరచాలన్నారు. ఎవరైనా ఎక్కడైనా డ్రగ్స్ బారిన పడినట్లు తెలిస్తే పోలీసులకు సమాచారం అందించాలన్నారు .ఈ సందర్భంగా విద్యార్థులతో 'డ్రగ్స్ నివారణ ప్రతిజ్ఞ'ను చేయించారు. ఎవరైనా డ్రగ్స్ సేవించినా, విక్రయించినా టోల్ ఫ్రీ నెంబర్-1908కు లేదా, కంట్రోల్ రూమ్ నెంబర్-8712671111కు సూచించాలన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ చింతల హరికుమార్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు వెంకట్రాం రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, కే.నందుగౌడ్, దత్తు, నికిత, అధ్యాపకులు నర్సింలు, రమేష్, దీపిక, నవీన, ఇర్షద్‌సుల్తానా, సల్మా, శ్వేత,లావణ్య, శిరీష, కరుణ,అనూషవిద్యార్థులు పాల్గొన్నారు.

సమగ్ర శిక్ష ఉద్యోగులను క్రమబద్ధీకరించాలి

నవతెలంగాణ-న్యాల్‌కల్



సమగ్ర శిక్షా అభియాన్‌లో పని చేస్తున్న ఉద్యోగులను క్రమబద్ధీకరించాల ని మండల వనరుల కేంద్రంలో గురువారం ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా సమగ్ర శిక్ష ఉద్యోగులు రవి మాట్లాడుతూ.. ప్రభుత్వానికి సమ్మె నోటీసులు ఇచ్చినప్పటికీ ఉద్యోగుల పట్ల నిర్లక్ష్య ధోరణి ప్రదర్శిస్తున్నదన్నారు. ఈ నిరసనలో కంప్యూటర్ ఆపరేటర్ మోహన్, సమగ్ర శిక్ష ఉద్యోగులు రవి, రాజు, రవి, విశ్వనాథ్, మాణిక్ పాల్గొన్నారు.

అంతారంలో నేడే జీవన్ముక్త రథోత్సవం

నవతెలంగాణ-మునిపల్లి



మండలంలోని అంతారం గ్రామంలో వెలసిన జీవన్ముక్త రుక్మిణి పాండురంగ ఆలయ ఉత్సవాలలో భాగంగా నేడు(శుక్రవారం) సాయంత్రం రథోత్సవ కార్యక్రమం నిర్వహించనున్నారు. ఇక్కడ ప్రతీయేట కనుల విందుగా రథోత్సవం జరుగుతుంది. ఈ రథాన్ని ఏర్పాటు చేయడానికి కొన్ని రోజుల ముందు నుండే సామాగ్రిని సిద్ధపరుస్తారు. వంశపారంపర్యంగా వస్తున్న ఆచారంలో భాగంగా కార్పెంటర్ పనులన్నీ కమ్మరి శేఖర్ నిర్వహిస్తారు. రథాన్ని గాండ్ల మల్లయ్య అందంగా అలంకరిస్తారు. ఇది కూడా వారికి వంశపార్యపరంగా వస్తున్నది. రథం ఊరేగింపులో కులమతాలకు అతీతంగా అందరూ కలిసి ఉత్సాహంగా పాల్గొంటారు. ఈ కార్యక్రమాన్ని చూడడానికి చుట్టుపక్కల గ్రామాల నుంచి అధిక సంఖ్యలో ప్రజలు కదిలి వస్తారు. ఈ కార్యక్రమాలన్నీ ఇప్పటికే ఆలయ పీఠాధిపతి బాలరాజ్ మహారాజు ఆధ్వర్యంలో ఘనంగా జరుగుతున్నాయి.

నవతెలంగాణ
మెదక్
శుక్రవారం | 29 నవంబర్ 2024 | www.navatelangana.com

మాసాయిపేట పాఠశాలకు స్టేషనరీ పంపిణీ



నవతెలంగాణ-వెల్దుర్తి

మాసాయిపేట మండల పరిధి స్టేషన్ మాసాయిపేటలో ప్రాథమిక పాఠశాల, అంగన్వాడి కేంద్రం విద్యార్థు లకు జిఎంఆర్ వరలక్ష్మి ఫౌండేషన్ కోఆర్డినేటర్ కూడిపూడి శ్రీనివాస్ నోట్ బుక్స్, పలకలు, స్టేషనరీ పంపిణీ చేశారు. మాజీ ఎంపీటీసీ స్టేషన్ శ్రీనివా స్ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఝాన్సీ రాణిలతో కలిసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడారు. పాఠశాలలో చదివే పేద విద్యార్థులకు ఎంతో ఉపయోగపడతాయన్నారు. ప్రతి ఒక్కరు బాగా చదువుకోవాలని విద్యార్థులకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఏ ఎస్ ఓ చరన్ కుమార్, సిబ్బంది శ్రీనివాస్ అంగన్వాడి టీచర్ వీణ వాలంటీర్ పోచాలు విద్యార్థులు పాల్గొన్నారు.

మధ్యాహ్న భోజనం భేష్

- డీఎల్‌పీఓ సురేష్ బాబు



నవతెలంగాణ-పాపన్నపేట

పాపన్నపేట ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజన నిర్వహణ తీరు బాగుందని డిఎల్పిఓ సురేష్ బాబు అన్నారు. ఆయన గురువారం పాపన్నపేట ఉన్నత పాఠశాల కస్తూరిబా పాఠశాలలను ఆకస్మికంగా తనిఖీ చేశారు మధ్యాహ్న భోజనాన్ని పాఠశాల ఇంచార్జ్ హెచ్ఎం యాదయ్యతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా వంట ఎలా ఉందని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. వంట సిబ్బంది మాస్కులు గ్లౌజులు ధరించాల్సిందిగా సూచించారు. వీరి వెంట మండల విద్యాధికారి ప్రతాపరెడ్డి, పంచాయతీ సెక్రెటరీ నయీమ్ తదితరులున్నారు

ఎట్లున్న రామాయంపేట బస్టాండ్ ఎట్లాయే..?

- అధికారులు, పాలకుల నిర్లక్ష్యంతో మరుగున పడిపాయే
- చిమ్మ చీకట్లో ప్రయాణికుల అవస్థలు..
- సరైన మూత్రశాలలు లేక ఇబ్బందులు..
- విధులు సరిగ్గా నిర్వహించడం లేదని సిబ్బందిపై ఆరోపణలు..?







నవతెలంగాణ-రామాయంపేట

ఒకప్పుడు తెలంగాణ రాష్ట్రంలోని ప్రముఖమైన రామాయంపేటలోని బస్టాండ్, గతకాలపు వైభవాన్ని కోల్పోయి, అధికారులు, పాలకుల నిర్లక్ష్యం కారణంగా ఇప్పుడు మరుగున పడిపోయిన పరిస్థితుల్లో ఉంది. ముఖ్యంగా రాత్రివేళల్లో విద్యుత్ దీపాలు వెలగక, చిమ్మ చీకట్లో ఉంటుండడంతో ప్రయాణికులు తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

చీకట్లో ప్రయాణికుల అవస్థలు

దేశంలోనే అతిపెద్ద జాతీయ రహదారి 44వ నేషనల్ హైవే పక్కనే ఉండడంతో రాత్రి 12 గంటల వరకు ప్రయాణికుల రాకపోకలు కొనసాగుతుంటాయి. ఉదయం నాలుగు గంటల నుండి ఇతర ప్రాంతాలకు వెళ్లి కాలేజీలతో పాటు ఇతర ప్రయాణికులు ప్రయాణాలు సాగిస్తుంటారు. బస్టాండ్‌లో అన్ని వసతులు కల్పించడంతోపాటు భద్రత ఏర్పాట్లు కూడా చేయాల్సిన బాధ్యత సంబంధిత అధికారులపై ఉంటుంది. కానీ బస్టాండ్ చుట్టూ చీకటి, మూల మౌలిక వసతులు లేకపోవడం కారణంగా, ప్రధానంగా మహిళా ప్రయాణికులు భయభ్రాంతులకు గురవుతున్నారు. రాత్రి చీకటిలో ఎలాంటి భద్రతా ఏర్పాట్లు లేని కారణంగా స్థానికులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

ఒకప్పుడు కిటకిటలాడిన రామాయంపేట బస్టాండ్

గతంలో రామాయంపేట బస్టాండ్ నిత్యం ప్రయాణికులతో కిటకిటలాడేది. అనేక బస్సులు ఆగేవి, ప్రత్యేక క్యాంటీన్, స్నాక్స్ స్టాల్స్ ఉండేవి. బస్టాండ్ విద్యుత్ దీపాలతో కళకళలాడేది. కానీ బైపాస్ రోడ్ ఏర్పడటంతో, ఇప్పుడు రామాయంపేట బస్టాండ్ లోకి కేవలం ఆర్డినరీ, ఎక్స్‌ప్రెస్ బస్సులు మాత్రమే వస్తున్నాయి.

ఆర్టీసీ సిబ్బంది విధులు నిర్వహించడం లేదని ఆరోపణలు

రామాయంపేట బస్టాండ్‌లోని కంట్రోల్ రూమ్‌లో పనిచేసే సిబ్బంది సమయపాలన పాటించడం లేదని ఆరోపణలు ఉన్నాయి. రామాయంపేటకు వచ్చి పోయే బస్సుల రికార్డుల నిర్వహణ చేయడంతో పాటు, ప్రయాణికులకు సరైన సమాచారం ఇచ్చేందుకు అందుబాటులో ఉండాల్సిన సిబ్బంది, అందుబాటులో ఉండడం లేదని పలువురు ప్రయాణికులు ఆరోపిస్తున్నారు.

అధికారులు, పాలకులు స్పందించండి

రామాయంపేట బస్టాండ్‌లో పేరుకుపోయిన సమస్యలపై సంబంధిత అధికారులు, పాలకులు స్పందించాల్సిందించాలని, స్థానికులు, ప్రయాణికులు విజ్ఞప్తి చేస్తున్నారు. ముఖ్యంగా విద్యుత్ దీపాలను వెంటనే ఏర్పాటు చేయడం, బస్టాండ్ మౌలిక వసతులను మెరుగుపరచడం, ప్రస్తుతం ఉన్న సిబ్బంది సరైన విధంగా విధులు నిర్వహించేటట్లు చర్యలు తీసుకుని, నూతన సిబ్బంది నియామకం వంటివి చేపట్టాలని కోరుతున్నారు.

"ఎట్లున్న రామాయంపేట బస్టాండ్ ఎట్లాయే?" అనే ప్రశ్నకు సమాధానం ఇప్పటికైనా అధికారులు, పాలకులు స్పందిస్తే, బస్టాండ్ తిరిగి తన వైభవాన్ని పొందగలదని ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

ధాన్యం దళారుల చేతుల్లోకి

- చేతులెత్తేసిన ఐకెపి, పీఎసిఎస్ సహకార సంఘాలు
- చోద్యం చూస్తున్న అధికారులు



నవతెలంగాణ-టేక్మాల్

ఇందిరా క్రాంతి పథకం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం రైతు సహకార సంఘం ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆట్టహాసంగా ప్రారంభించినప్పటికిని లక్ష్యం నెరవేరకపోవడంతో రైతులు పక్క చూపులు చూస్తున్నారు. రైతుల అవసరాలను ఆసరాగా చేసుకుని దళారులు రంగంలోకి దిగి ధాన్యాన్ని కొంటున్నారు.. ప్రైవేట్ వ్యక్తులు ధాన్యాన్ని, రూ.2100 లు నగదు, ధాన్యం తూకం 40 కిలోల బ్యాగుకు 42కిలోల 300 గ్రాములు అదనంగా తీసుకుంటున్నారు. ఇదేమిటని ప్రశ్నిస్తే ఒక కిలో సంచి తరుగు ఒక కిలో 300 గ్రాములు దాన్యం తరుగు అని చెబుతున్నారు. సుమారుగా ఒక క్వింటాలుకు ఐదు కిలోల ధాన్యం తరుగు పోతున్నప్పటికిని, రైతులు దళారులకు అమ్ముకుంటున్నారు. సుమారుగా మండలంలో ఇప్పటివరకు సగానికి పైగా ధాన్యాన్ని దళారులే కొన్నట్లు తెలుస్తుంది. ఇప్పటికైనా అధికారులు స్పందించి ప్రభుత్వం ఆధీనంలో నడుస్తున్న ధాన్యం కేంద్రాలలో లారీల కొరత లేకుండా ట్రాన్స్పోర్ట్ భారం రైతులపై పడకుండా హమాలీల ఖర్చు లేకుండా సెంటర్లు సక్రమంగా నిర్వహించి సకాలంలో తూకం నిర్వహిస్తే రైతులు ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలకు ధాన్యాన్ని తరలిస్తారని రైతులు వాపోతున్నారు.

కాంగ్రెస్ సంబరాలు ఎందుకోసం..?

- ఇచ్చిన హామీలను నెరవేర్చనందుకా ?
- 1వ తేదీ నుంచి 5వ తేదీ వరకు బీజేపీ బైక్ ర్యాలీ



నవతెలంగాణ-నిజాంపేట

తెలంగాణ రాష్ట్రంలో రైతు సంబరాలు అంటూ సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించడం విడ్డూరంగా ఉందని బీజేపీ మెదక్ జిల్లా అధ్యక్షులు గడ్డం శ్రీనివాస్, నియోజకవర్గ ఇన్చార్జి పంజా విజయ్ కుమార్‌లు అన్నారు. వారు మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడు తూ డిసెంబర్ 3వ తేదీ నుంచి మండల కేంద్రం నుంచి జిల్లా కేంద్రం వరకు బైక్ ర్యాలీ తీయడం జరుగు తుందన్నారు . బిజెపి శ్రేణులు రైతులు అధిక సంఖ్యలో పాల్గొని బైక్ ర్యాలీ విజయవంతం చేయాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం హామీలు నెరవేర్చడంలో విఫలమైందని రైతులకు రుణమాఫీ పూర్తిగా చేయలేదని మండిపడ్డారు. మహిళలకు రూ.2500, వృద్ధులకు రూ.4000 పింఛను, నిరుద్యోగ భృతి ఇవ్వలేదన్నారు. కల్యాణ లక్ష్మికి తులం బంగారం ఇవ్వ డం లేదని మండిపడ్డారు. బీఆర్ఎస్ బాటలోనే కాంగ్రెస్ పార్టీ నడుస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా కార్యదర్శి శ్రీనివాస్, జిల్లా ఉపాధ్యక్షులు తీగల శ్రీనివాస్ గౌడ్, శంకర్ గౌడ్, రాములు, మండల అధ్యక్షులు చంద్రశేఖర్, నరేష్ మహంకాళి, మండల ఉపాధ్యక్షులు సిద్ధిరాంరెడ్డి, నరేందర్ ,జిపి స్వామి, ప్రశాంత్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ పార్టీ దీక్ష దివాస్ విజయవంతం చేయాలి

నవతెలంగాణ-మెదక్‌టౌన్

కేసీఆర్ ఆమరణ నిరాహార దీక్షతో దేశవ్యాప్తంగా తెలంగాణ రాష్ట్రం ఆవిర్భావం అన్వార్యమని అప్పటి ప్రభుత్వాలు కెసిఆర్ నిరాహార దీక్షను చూసి నివ్వరపోయి తెలంగాణ రాష్ట్రాన్ని ప్రకటించడం జరిగిందని పట్టణ బిఆర్ఎస్ నాయకులు మామిళ్ళ ఆంజనేయులు అన్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని సిద్ధింప చేసిన కేసీఆర్ ఆమరణ నిరాహార దీక్ష పురస్కరించుకొని రేపు జరగబోయే దీక్ష దివాస్ కార్యక్రమానికి జిల్లావ్యాప్తంగా బిఆర్ఎస్ శ్రేణులు అందరూ రావాల్సిందిగా కోరారు.

నాణ్యమైన భోజనాన్ని అందించాలి



నవతెలంగాణ-చిన్నశంకంపేట

విద్యార్థులకు నాణ్యమైన రుచికరమైన భోజనాన్ని అందించాలని ఎంపీడీవో దామోదర్ అన్నారు. మండలంలోని అంబాజీపేట పాఠశాల లో గురువారం మధ్యాహ్నం భోజన పథకాన్ని పరిశీలించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు నాణ్యమైన రుచికరమైన భోజనాన్ని అందించాలని సూచించారు. తాజా కూరగాయలతో వంటలు చేయాలని మధ్యాహ్న భోజన నిర్వాహకులు ఆయన సూచించారు. ప్రధానోపాధ్యాయురాలు అన్నపూర్ణ, ఈవో ప్రదీప్ ఉన్నారు.

అంగన్వాడీ కేంద్రాలను సందర్శించిన ఎంపిఓ



నవతెలంగాణ-నార్సింగి

మండల పరిధి గ్రామమైన శేరిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాల, అంగన్వాడీ ఒకటి, రెండవ సెంటర్లను ఎంపీఓ సయీద్ గురువారం సందర్శించారు. ఈ సందర్భంగా కిచెన్ షెడ్, వంట గదులు పరిశీలించారు. వంట గది పరిసరాలను, వంట పాత్రలను, వంట సామాగ్రి, బియ్యాన్ని, త్రాగు నీటి వసతులను పరిశీలించి పలు సూచనలు చేశారు. అనంతరం మరుగు దొడ్లను పరీక్షించగా వాటికి తలుపులు విరిగి ఉండడాన్ని చూసి అసహనాన్ని వ్యక్తం చేశారు. త్వరితగతిన మురుగు వ్యవస్థ, తలుపులు మరమ్మత్తుల చేయించాలని ఆదేశించారు. వల్లూరు గ్రామ పంచాయితీ కార్యదర్శి అంజి రెడ్డి ఉన్నారు.

దివ్యాంగులను ఆదుకోవాలి



నవతెలంగాణ-నార్సింగి

ఎన్నికలలో ఇచ్చిన హామీ మేరకు తమ ఆసరా పింఛను పెంచి తమను ఆదుకోవాలని మండల దివ్యాంగుల సంఘం అధ్యక్షుడు ధర్మాకర్ శ్రీధర్ అన్నారు. ఈ విషయమై గురువారం స్థానిక ఎంపిడిఓ ఆనంద్‌కు వినతి పత్రం అందజేశారు. అనంతరం శ్రీధర్ మాట్లాడుతూ తాము దివ్యంగులు అవడం వల్ల ఇతరుల లాగ పనులు చేయడం కష్టమని, నిత్యావసర వస్తువుల ధరలు పెరిగి పోయి తమకు బ్రతుకు భారం అవుతుందని వాపోయారు. సీఎం రేవంత్ రెడ్డి తమపై దృష్టి సారించి తమ పెన్షన్లను పెంచి తమను ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కందరి రామ చంద్రం, బాలరాజు, పోచయ్య, ఫరూఖ్, యాదగిరి, అఫ్సర్, దుర్గయ్య, నర్సవ్వ, బీజాన్ బీ, కుల్సుమ్ పాల్గొన్నారు.

రెండు లక్షల ఎల్ఓసీ అందజేత



నవతెలంగాణ-నార్సింగి

పట్టణ కేంద్రానికి చెందిన కుమ్మరి కిష్టయ్య భార్య కుమ్మరి నీలకు హైదరాబాద్ లోని నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స కోసం రెండు లక్షల ఎల్ఓసీను బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మైలారం బాబు అందజేశారు. ఈ సందర్భంగా బాబు మాట్లాడుతూ దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి ప్రజా సేవకు ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటారని, అధికారంలో ఉన్నా, ప్రతిపక్షం లో ఉన్నా బాధితులకు అండగా నిలుస్తారని అన్నారు. ఎమ్మెల్యే ప్రభాకర్ రెడ్డి కుమ్మరి నీల చికిత్స నిమిత్తం మంజూరు చేయించిన రెండు లక్షల ఎల్ఓసీని గురువారం అంద జేసామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి భూపతి రాజు, పీఏసీఎస్ చైర్మన్ శశిధర్ రెడ్డి, నాయకులు రాజు, స్వామి, సత్యం తదితరులు పాల్గొన్నారు.

జ్యోతిరావు పూలే ఆశయాలను కొనసాగిస్తాం

- సీపీఐఎం ఆధ్వర్యంలో జ్యోతిరావు పూలే వర్ధంతి



నవతెలంగాణ-మెదక్ టౌన్

బడుగు, బలహీన, అణగారిన వర్గాల ఆశాజ్యోతి మహాత్మ జ్యోతిరావు పూలే 134 వర్ధంతిని గురువారం మెదక్ పట్టణంలో కేవల్ కిషన్ భవన్‌లో సీపీఐఎం ఆధ్వర్యంలో జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సీపీఐఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కె. మల్లేషం మాట్లాడుతూ బడుగు, బలహీన అట్టడుగు వర్గాలకు ఆ రోజుల్లో చదువు లేదని, చదువు చెప్పిన మొదటి గురువు మహాత్మా జ్యోతిరావు పూలే అన్నారు. ఆయన భార్యకు సైతం చదువు నేర్పించి, అణగారిన శూద్రుల పిల్లలకు చదువు నేర్పించాలని ఉద్దేశం తో మొదటిసారిగా పాఠశాలలు ఏర్పాటు చేశారన్నారు. అట్టడుగు వర్గాలకు విద్యను అందించడంలో ఎనలేని కృషి చేశారన్నారు. సనాతన ధర్మం ఎంతో గొప్పదని శూద్రులను, అతిశూద్రులను హక్కు లేని దాసులుగా అప్పటి సమాజంలో మార్చారన్నారు. దానికి వ్యతిరేకంగా అనేక అవమానాలను భరిస్తూ పూలే పోరాడారన్నారు. అన్ని ఉద్యోగాలను బ్రాహ్మ ణులే కాజేయకుండా వారి జనాభా ప్రకారం ప్రభుత్వ ఉద్యో గాలు కేటాయించి మిగిలిన ఉద్యోగాలను క్షుద్ర, అతిశూ ద్రులకు ఇవ్వాలని పోరాటం చేశారన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బి. బస్వరాజు, నాయకులు సత్యం, రాణి కృప, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలలో 10 జీపీఏ సాధించాలి

- వంట సరుకులు, వండే పదార్థాలలో నాణ్యతా ప్రమాణాలు తప్పనిసరిగా పాటించాలి
- రైతు సంక్షేమమే ధ్యేయం, సమర్థవంతంగా ధాన్యం కొనుగోలు
- విస్తృతంగా పర్యటించి జిల్లా కలెక్టర్
- జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



నవతెలంగాణ-పాపన్నపేట

పాపన్నపేట మండలం కొత్తపల్లి జిల్లా పరిషత్ హైస్కూల్ వెనుకబడిన తరగతుల బాలుర వసతిగృహం, దాన్ని కొనుగోలు కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ సందర్శించి ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వంట గదిని పరిశీలించి, మెనూకి సరిపడా వంట సరుకులు ఉన్నాయా మెనూకి సరిపడా గుడ్లు ఉన్నాయా లూవా అని నిర్వాహకులను అడిగారు. ఈ క్రమంలో వారు స్పందిస్తూ. మెనూకి సరిపడా వంట సరుకులు ఉన్నాయని, ఉల్లిగడ్డలు పాడవకుండా గాలికి ఆరబెట్టి నట్లు నిర్వాహకులు కలెక్టర్‌కు వివరించారు. వంట సరుకులు, వండే పదార్థాలలో నాణ్యత ప్రమాణాలు తప్పనిసరిగా పాటించాలని, శుచికరమైన ఆహారాన్ని విద్యా ర్థులకు అందించాలని కలెక్టర్ సూచించారు. అనంతరం విద్యార్థులతో మాట్లా డుతూ మెనూ ప్రకారం ఆహారం పెడుతున్నారా? ఉదయం అల్పాహారం ఎన్ని గంటలకు పెడుతున్నారు? అని అడిగారు. ఈ నేపథ్యంలో వారు స్పందిస్తూ మెనూ ప్రకారం భోజనం అందిస్తున్నారని, ఉదయం అల్పాహారం 8:30 గంటలకు పెడుతున్నారని విద్యార్థులు కలెక్టర్‌కు వివరించారు. అదే విధంగా పదవ తరగతి విద్యార్థులతో మాట్లాడారు. అభ్యాస దీపికను కచ్చితంగా అనుసరించాలన్నారు. ఈసారి వంద శాతం ఫలితాలు సాధించాలని, 10/10 జీపీఏ రావాలంటే ప్రతి రోజూ బడికి హాజరు కావాలని, విద్యార్థులకు సూచించారు. ప్రత్యేక తరగతిలో వారంలో నాలుగు రోజులు గణితాన్ని సాధన చేయించాలని, ప్రతిరోజూ స్టడీ అవర్స్ లో రెండు సమస్యలను ఇచ్చి పరిష్కరించేలా చూడాలన్నారు. పాత ప్రశ్న పత్రాలను సాధన చేయించాలని టీచర్లను ఆదేశించారు.

రైతుల ఖాతాల్లో రూ.250 కోట్లు

జిల్లాలో 1,80,463 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసి, రూ. 250 కోట్లు రైతుల ఖాతాలో జమ చేయడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. ధాన్యం కొనుగోళ్లలో రైతులను ఇబ్బంది పెడితే కఠిన చర్యలు తప్పవని కేంద్ర నిర్వాహకులను హెచ్చరించారు. తాలు లేకుండా సరిచూసుకోవాలని, తేదీ, రైతు పేరు, ఫోన్ నంబర్, ధాన్యం కొనుగోళ్ళ పూర్తివివరాలతో రిజిస్టర్లలో సక్రమంగా నమోదు చేయాలని, ధాన్యం కొనుగోలు పూర్తి కాగానే అదే రోజు మిల్లులకు తరలించాలని, తేమ శాతం వచ్చిన వెంటనే ధాన్యాన్ని కాంటా పూర్తి చేసి, ఓపిఎమ్స్ లో నమోదు చేయాలన్నారు ఈ కార్యక్రమంలో కొత్తపల్లి సొసైటీ చైర్మన్ టీ రమేష్,పాపన్నపేట తాసిల్దార్ సంబంధిత ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వహకులు, వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ వార్డెన్, కొత్తపల్లి ప్రాథమిక ఉన్నత పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు దత్తు రెడ్డి పాల్గొన్నారు.

విద్యా వ్యవస్థను భ్రష్టు పట్టిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం

- మరణించిన శైలజ కుటుంబంలో ఉద్యోగం ఇవ్వాలి
- ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి అజయ్ కుమార్



నవతెలంగాణ-మెదక్ టౌన్

రాష్ట్రంలో రోజురోజుకు విద్యా వ్యవస్థను రేవంత్ రెడ్డి ప్రభుత్వం భ్రష్టు పట్టిస్తుందని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి అజయ్ కుమార్ అన్నారు. అందులో భాగంగానే రోజుకో జిల్లాలో ఫుడ్ పాయిజన్, విద్యార్థులు అస్వస్థకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని, ఫుడ్ పాయిజన్‌తో విద్యార్థుల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్న ప్రభుత్వానికి కచ్చితంగా బుద్ధి చెప్తామని తెలిపారు. రాష్ట్రంలో రోజురోజుకు ప్రభుత్వ పాఠశాలలో ఫుడ్ పాయిజన్ కేసులు వెలుగు చూస్తున్నా ప్రభుత్వం కనీసం స్పందించడం లేదని, వంకిడి ఘటనలో విద్యార్థిని చనిపోయినా కూడా, ఇలాంటి ఘటనలపై ప్రభుత్వం సరైన చర్యలు తీసుకోవడం లేదని వాపోయారు. తక్షణమే రాష్ట్రంలో విద్య వ్యవస్థపై ముఖ్యమంత్రి సమీక్ష చేసి ఈ తరహా ఘటనలు జరగకుండా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. నారాయణపేట మణుగూరు జిల్లా పరిషత్ ప్రభుత్వ పాఠశాలలో జరిగిన ఫుడ్ పాయిజన్ ఘటనపై సమగ్ర విచారణ జరిపించాలని ఘటనకు కారకులైన వారిని శిక్షించాలని కోరారు. రాష్ట్రంలో నాసిరకం బియ్యం నిత్యవసర సరుకులు అందించకుండా అధికారులు తనిఖీలు చేపట్టాలని, పెరిగిన ధరలకు అనుగుణంగా నాణ్యమైన పౌష్టికాహారం అందించాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో సమరశీల పోరాటాలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా టౌన్ కమిటీ సభ్యులు కార్తీక్, విద్యార్థులు పాల్గొన్నారు.

కల్వకుంటలో ఉచిత మెగా వైద్య శిబిరం



నవతెలంగాణ-నిజాంపేట

మండల పరిధిలోని కల్వకుంట గ్రామ పంచాయతీ కార్యాలయం దగ్గర ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించామని డాక్టర్ అనూష, జాహ్నవి తెలిపారు. వారు ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈ వైద్య శిబిరంలో బీపీ, షుగర్ పరీక్షలు కంటి పరీక్షలతో పాటు, చెవి, ముక్కు, గొంతు, వరిబీజము, బీజకుట్టు,గడ్డలు,కనతులు, థైరాయిడ్ గడ్డలు, గర్భ సంచికి సంబంధించిన సమస్యలు, కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు, చర్మ సమస్యలు, మోకాళ్ళ నొప్పులు, నడుము నొప్పులు, ఊపిరితిత్తుల సమస్యలు చూసి మందులు ఉచితంగా పంపిణీ చేయడం జరిగిందన్నార్. ఈ వైద్య శిబిరంలో 130 మందికి షుగర్, బీపీ, టెస్టులు చేయడం జరిగిందన్నారు. ఈ వైద్య శిబిరంలో డాక్టర్లు, షాకీర్, సునీల్, స్నేహిత్, మార్కెటింగ్ ఇంచార్జి కుమారస్వామి,సంజయ్ , శేఖర్ బాబు,సాయి సుకేష్ ,కళ్యాణిలు పాల్గొన్నారు.

మతోన్మాద కేంద్ర ప్రభుత్వ విధానాలపై పోరాడుదాం

- వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో జిల్లా సదస్సు



నవతెలంగాణ-మెదక్ టౌన్

కేంద్ర ప్రభుత్వం మతోన్మాద, రాజ్యాంగ విలువలతో ధ్వంసం చేసే విధానాలను నిరసిస్తూ గురువారం మెదక్‌లోని కేవల్ కిషన్ భవన్‌లో వామపక్షాల ఆధ్వర్యంలో జిల్లా సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం మెదక్ జిల్లా కార్యదర్శి నర్సమ్మ, సిపిఐ మెదక్ జిల్లా కార్యదర్శి ఖాలేక్‌లు మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వం మూడోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజల మీద, కార్మికుల మీద, పౌర హక్కుల మీద రాజ్యాంగ విలువల మీద దాడులు చేస్తుందన్నారు. ప్రజలు కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను పట్టించుకోకుండా, హిందూ మతాన్ని ఎజెండా గా ముందుకు తీసుకొస్తుందన్నారు. ఒకే దేశం-ఒకే ఎన్నికలు - ఒకే మతం ఉండాలన్న దురుద్దేశంతో కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం వ్యవహరిస్తుందన్నారు. భారతదేశంలో భిన్న సంస్కృతులు - భిన్న మతాలు వారు నివసిస్తున్నప్పటికీ వారిని విడదీసే ప్రయత్నం బిజెపి చేస్తుందన్నారు. భారత రాజ్యాంగం ప్రకారం లౌకిక విధానంగా ఉండాలని విధానాన్ని కేంద్ర బిజెపి ప్రభుత్వం తుంగలో తొక్కుతుందన్నారు. దేశంలో ఒక్కొక్క రాష్ట్రంలో ఒక్కొక్క విధంగా సాంప్రదాయాలు ఉన్నాయన్నారు. వీటన్నిటిని కాలరాసే పద్ధతిలో కేంద్ర బిజెపి ప్రభుత్వం ఉందన్నారు. రాబోయే రోజుల్లో దేశంలో ఉన్న లౌకిక, ప్రజాస్వామ్య శక్తులన్నిటిని ఐక్యం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎ. మల్లేశం, కే. మల్లేశం, రాష్ట్ర నాయకులు శోభన్ నాయక్, నాయకులు గౌరీ, సత్యం, పాల్గొన్నారు.

ఘనంగా రైతు పండగ

- కలెక్టర్ రాహుల్ రాజ్



నవతెలంగాణ-మెదక్

రాష్ట్ర ప్రభుత్వం రైతు అభివృద్ధియే లక్ష్యంగా చేపట్టిన పథకాలపై అవగాహన కల్పించేందుకు మూడు రోజుల పాటు రైతు పండుగను ఘనంగా నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు. ప్రజా పాలన విజయోత్సవాలలో భాగంగా స్థానిక సమీకృత కలెక్టరేట్ ఆవరణలో రైతు పండుగను కలెక్టర్ రాహుల్ రాజ్ లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మెదక్ జిల్లా రైతాంగం కోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వివిధ పథకాలను వ్యవసాయ, అనుబంధ శాఖల సమన్వయంతో విజయ వంతంగా అమలు చేయడం జరిగిందన్నారు. మెదక్ జిల్లా రైతు సంక్షేమ పథకాల విజయాల గురించి వివరించారు. జిల్లాలోని రైతాంగం సంక్షేమానికి ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను అభినందిస్తూ, ఈ పథకాలు రైతుల ఆర్థిక స్థితిని మెరుగుపరుస్తాయన్నారు. రైతుల అభివృద్ధి అందరి బాధ్యతగా తీసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. పంట రుణాల మాఫీ చేయడం చిన్న మరియు సన్నకారు రైతులకు చాలా పెద్ద సహాయం.రుణ మాఫీ వారి కుటుంబానికి చాలా ఉపశమనం కలిగించిం దన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయాధికారి గోవిం ద్, జిల్లా సివిల్ సప్లై ఆఫీసర్ సురేష్ , జిల్లా గ్రామీణ అభి. వృద్ధి అధికారి శ్రీనివాసరావు , జిల్లా కోపరేటివ్ ఆఫీసర్ కరుణాకర్‌లు పాల్గొన్నారు.

కార్మిక చట్టాలను తుంగలో తొక్కుతున్న రైస్ మిల్లు యజమానులు

- బీహార్ నుంచి పొట్టకూటి కోసం వచ్చి మృత్యువు
- కార్మికులకు ఇన్సూరెన్స్ చేస్తున్నారా?
- బాధితులకు న్యాయం చేయాలని పలువురు డిమాండ్




నవతెలంగాణ-నిజాంపేట

బీహార్ నుంచి కూలీలు పొట్టకూటి కోసం రైస్ మిల్లులలో పని చేస్తూ మృత్యువాత పడుతున్నారు. చతిస్ ఘడ్, మధ్యప్రదేశ్, ఉత్తరప్రదేశ్, లాంటి రాష్ట్రాల నుంచి ఎంతోమంది కూలీలు తమ పొట్టకూటి కోసం తెలంగాణ రాష్ట్రానికి కూలీలుగా వచ్చి పనిచేస్తున్నారు. కానీ రాష్ట్ర ప్రభుత్వము వారికి ఎలాంటి రక్షణ కల్పించడం లేదని, కార్మికులకు వారి పేరున ఇన్సూరెన్స్ చేయించాలని నిబంధనలు ఉన్నప్పటికీ ఇక్కడ పని చేయించుకుంటున్న యజమానులు మాత్రం వారి పేరున ఇన్సూరెన్స్ చేయడం లేదనే వాదనలు వినిపిస్తున్నాయి. మండల పరిధిలోని నస్కల్ గ్రామ శివారులో గల సాయి గాయత్రి రైస్ మిల్లులో గత మూడు రోజుల క్రితం బీహార్‌కు చెందిన వ్యక్తి మృతి చెందినట్లు సమాచారం.. భార్య భర్తలు గొడవపడి భర్త విషం తాగి మరణించాడని, మృత దేహానికి పోస్టుమార్టం చేసి బీహార్ రాష్ట్రానికి తరలించి వారి కుటుంబ సభ్యులకు అప్పజెప్పినట్లు సమాచారం. చనిపోయిన కార్మికుని కుటుంబాన్ని రైస్ మిల్లు యజమానులు ఆదుకోవాలని అతని కుటుంబానికి రూ.10 లక్షలు అందజేయాలని పలువురు డిమాండ్ చేస్తున్నారు. రైస్ మిల్లులను తనిఖీ చేయాల్సిన అధికారులు, లేబర్ ఆఫీసర్లు అటువైపు ఎవరు కూడా కన్నెత్తి చూడడం లేదని పలువురు వాపోతున్నారు. సంబంధిత అధికారులు వెంటనే స్పందించి రైస్ మిల్ నిర్వాహకులపై కార్మిక శాఖ అధికారులు తగు చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

రూ.10 లక్షలు నష్టపరిహారం చెల్లించాలి

ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి అయ్యవారు లక్ష్మణ్



రైస్ మిల్లులో గత మూడు రోజుల క్రితం బీహార్ రాష్ట్రానికి చెందిన కార్మికుడు మృతి చెందాడు. మృతుని కుటుంబానికి రైస్ మిల్లు యజమానులను రూ.10 లక్షలు నష్టపరిహారం చెల్లించాలి. రైస్ మిల్లులలో పనిచేసే ప్రతి కార్మికుని పేరున ఇన్సూరెన్స్ చేయించాలి. మృతుని కుటుంబానికి సరియైన న్యాయం చేయని యెడల లేబర్ కమిషనర్ దృష్టికి తీసుకెళ్లడం జరుగుతుంది.

కేజీబీవీ యూఆర్ఎస్ ఉద్యోగులకు కనీస వేతనం ఇవ్వాలి

- టీఎస్ యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి పద్మారావు



నవతెలంగాణ-మెదక్ టౌన్

కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాలు, అర్బన్ రెసిడెన్షియల్ పాఠశాలలో పని చేస్తున్న ఉపాధ్యాయులు, ఉద్యోగులకు సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ మెదక్ జిల్లా ప్రధాన కార్యదర్శి పద్మారావు డిమాండ్ చేశారు. మెదక్ జిల్లా లోను కేజీబీవీ , యుఆర్ఎస్ పాఠశాలలో ఉపాధ్యాయులతో కలిసి భోజన విరామ సమయంలో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయులు, ఉద్యోగులు చాలీచాలని జీతాలతో జీవితాలు గడుపుతున్నారని, నిత్యవసర ధరలు ఆకాశానందుతున్నాయని, పని భారం ఎక్కువ అవుతున్న జీతాలు మాత్రం పెరగడం లేదని వాపోయారు. వెంటనే ప్రభుత్వం స్పందించి కేజీబీవీ, యుఆర్ఎస్ లో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు, ఉద్యోగులకు కనీస వేతనం అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టిఎస్పిటిఎఫ్ జిల్లా అధ్యక్షులు శ్రీనివాసరావు, కేజీబీవీ యు ఆర్ ఎస్ ఉపాధ్యాయులు కవిత, నవీన్, పూర్ణచంద్రరావు, లక్క, శ్రీశైలం, విజయరావు తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలల్లో వంట చేసే వారికి అవగాహన



నవతెలంగాణ-నిజాంపేట

తెలంగాణ రాష్ట్ర విద్యాశాఖ ఆదేశాల మేరకు మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ హై స్కూల్‌లో మండల ఎంఈఓ యాదగిరి వంట వారితో సమావేశం ఏర్పాటు చేశారు. మండలంలోని ప్రతి పాఠశాలలో ఉన్న వంట వారితో సమావేశం నిర్వహించి మధ్యాహ్న భోజనం నాణ్యత గురించి తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వంట వండేటప్పుడు తీసుకోవలసిన పరిశుభ్రత, జాగ్రత్తల గురించి తగు సలహాలు సూచనలు చేశారు. పాఠశాలలో తప్పనిసరిగా మధ్యాహ్న భోజనం మెనూ ప్రకారం వంట చేయాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు జ్ఞానమాల, జై మాధవి దేవి, సంఘ సేవకులు నరేందర్ రెడ్డి , సి ఆర్ పి రాజు, వివిధ పాఠశాలల వంటవారు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలంగాణ దినపత్రిక
4
సిద్దిపేట
శుక్రవారం | 29 నవంబర్ 2024 | www.navatelangana.com

దిలావర్‌పూర్ రైతుల స్ఫూర్తితో పోరాటం



- స్వేరోస్ నెట్ వర్క్ రాష్ట్ర సభ్యుడు బొర్ర సురేశ్

నవతెలంగాణ-బెజ్జంకి

ఆదిలాబాద్ జిల్లా దిలావర్ పూర్ రైతుల స్ఫూర్తితో మండలంలోని గుగ్గిల్ల, పోతారం గ్రామ శివారుల్లో నిర్మిస్తున్న ఇథనాల్ పరిశ్రమ నిర్మాణాలను ప్రభుత్వం రద్దు చేయాలని పోరాటం చేపట్టనున్నట్టు స్వేరోస్ నెట్ వర్క్ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు బొర్ర సురేశ్ కుమార్ గురువారం తెలిపారు. పంటలపై, భూమి, భూగర్భ జలాలపై ప్రభావం చూపి మానవ మనుగడను ప్రశ్నార్థకంగా మార్చే ఇథనాల్ పరిశ్రమ నిర్మాణం వల్ల మండలంలోని పోతారం, ముత్తన్నపేట, దాచారం, బెజ్జంకి క్రాసింగ్, గుగ్గిల్ల పరిసర గ్రామాల్లోని భూములు సారవంతం కోల్పోయి పంటలు, భూగర్భ జలాలు, పర్యావరణం కలుషితమై విషం చిమ్మడానికి సిద్ధమవుతున్నాయని, ఇప్పటికైనా అయా గ్రామాల రైతాంగం విశ్రమించకుండా పోరాట పటిమను ప్రదర్శించి పరిశ్రమ నిర్మాణాలను ప్రభుత్వం రద్దు చేసేవరకు ఉద్యమించాలని సురేశ్ కుమార్ విజ్ఞప్తి చేశారు. ప్రజల జీవనానికి ముప్పుగా మారనున్న ఇథనాల్ పరిశ్రమ నిర్మాణాలను రద్దు చేసేంత వరకు స్వేరోస్ నెట్ వర్క్ అధ్వర్యంలో పోరాటానికి ప్రణాళిక రూపొందిస్తున్నామని మండలంలోని అయా రాజకీయ, ప్రజాసంఘాల నాయకులు, రైతాంగం కలిసి రావాలని సురేశ్ కుమార్ కోరారు.

ఆయిల్ పామ్ సాగుతో అధిక ఆదాయం



నవతెలంగాణ-జగదేవపూర్

ఆయిల్ పామ్ సాగుతో అధిక ఆదాయం లభిస్తుందని మండల వ్యవసాయ అధికారి వసంతా రావు అన్నారు. మండలంలో ఇప్పటివరకు సుమారు 600 ఎకరాల్లో ఆయిల్ పామ్ సాగు చేపట్టారన్నారు. గురువారం జగదేవపూర్ గ్రామంలో ఆయిల్ పామ్ సాగు, ప్రభుత్వం అందిస్తున్న రాయితీలు, సాగులో మెలకువలపై రైతులకు అవగాహన కల్పించారు. మొదటి 3 ఏండ్ల వరకు అంతర పంటల సాగుతో ఆదాయం సమకూరుతుందని, నాలుగో ఏడాది నుంచి ఆయిల్ పామ్ గెలలు చేతికి వచ్చి ఆదాయం మొదలవుతుందని చెప్పారు. ఈ ఆయిల్ పామ్ సాగులో చీడపీడల బెడద కూడా తక్కువేనని తెలిపారు. జగదేవపూర్ గ్రామంలో ఆయిల్ పామ్ తోటలో కంది అంతర పంటగా సాగు చేస్తున్న రైతు బీరోల్ల సైదులు గారి తోటను సందర్శించి తగు సూచనలు చేశారు. ఆయిల్ పామ్ సాగు ఆసక్తి ఉన్న రైతులు స్థానిక వ్యవసాయ విస్తీర్ణ అధికారులను సంప్రదించి తమ వివరాలు నమోదు చేసుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆయిల్ ఫెడ్ ఫీల్డ్ ఆఫీసర్ విజయ్, వ్యవసాయ విస్తీర్ణ అధికారి ఖలీల్, రైతులు పాల్గొన్నారు.

సీపీఐ(ఎం) బహిరంగ సభను జయప్రదం చేయండి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు శెట్టిపల్లి సత్తిరెడ్డి
- సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు చొప్పరి రవి కుమార్
- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సందబోయిన ఎల్లయ్య









నవతెలంగాణ-మద్దూరు/ కొమురవెల్లి

డిసెంబర్ 1న గజ్వేల్‌లో జరిగే సీపీఐ(ఎం) జిల్లా మహాసభల సందర్భంగా జరిగే బహిరంగ సభను జయప్రదం చేయాలని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు శెట్టిపల్లి సత్తిరెడ్డి, ఆ పార్టీ జిల్లా కమిటీ సభ్యులు చొప్పరి రవి కుమార్, పిలుపునిచ్చారు. గురువారం మర్రి ముచ్చాలలో సత్తిరెడ్డి పార్టీ మండల కార్యదర్శి తాడూరు రవిందర్ తో కలిసి బహిరంగ సభను జయప్రదం చేయాలని కరపత్రాలు పంపిణీ చేశారు. అలాగే దూల్మిట్ట, బైరాన్‌పల్లి, బెక్కల్ తోర్నాల జాల పల్లి గ్రామాల హమాలీ కార్మికుల సమావేశాలు నిర్వహించి కరపత్రల ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు వేర్వేరుగా మాట్లాడుతూ డిసెంబర్ 1, 2తేదీల్లో సీపీఐ(ఎం) సిద్దిపేట జిల్లా 3వ మహాసభలు గజ్వేల్ పట్టణంలో జరుగుతున్నాయని 1వ తేదీన భారీ బహిరంగ సభ నిర్వహింస్తామని ఈ బహిరంగ సభకు కార్మికులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. మహాసభలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల మీద కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై చర్చించి రానున్న కాలంలో పోరాటాలను ఉధృతం చేసేందుకు ఈ మహాసభ వేదిక కానున్నదని అన్నారు. అనేక హామీలు ఇచ్చిన ప్రభుత్వాలు హామీలు అమలు చేయకుండా పక్కదారి పట్టిస్తున్నారని ,హామీల అమలు కోసం ప్రతి ఒక్కరు పోరాటాలకు రావాలని రానున్న కాలంలో ప్రజా సమస్యలపై అనేక పోరాటాలు నిర్వహిస్తామని అన్నారు. 1న బహిరంగ సభ ,2 తేదీన ప్రతినిధుల సభ జరుగుతుందని తెలిపారు. ఈ బహిరంగ సభకు ముఖ్య అతిథులుగా సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం, కేంద్ర కమిటీ సభ్యులు జి.నాగయ్య రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు చుక్క రాములు, హాజరవుతున్నారని తెలిపారు. 1న జరిగే బహిరంగ సభకు మండలం నుంచి అధిక సంఖ్యలో కార్మికులు, ప్రజలు తరలిరావాలని కోరారు. ఈ సమావేశంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు దాసరి ప్రశాంత్, దూల్మిట్ట మండల కార్యదర్శి పోతిరెడ్డి రాజు, జిల్లా నాయకులు తాడూరి భరత్, చొప్పరి ప్రసాద్, ఒంటె సత్యనారాయణ, ముసలమైన రాజు, మల్ల మొగిలి, తీగుళ్ళ కనకయ్య, మల్లం రమేష్, మ్యకా యాదగిరి, పర్శరములు, సురేష్, కాశీ రాములు, బుచ్చయ్య, బావు ప్రభాకర్, చిలువేరు మహేష్, తదితరులు పాల్గొన్నారు

నవతెలంగాణ-గజ్వేల్

సీపీఐ(ఎం) తన నిర్మాణంలో భాగంగా గ్రామస్థాయి శాఖ నుంచి అఖిల భారత స్థాయి వరకు మహాసభలు ప్రతి మూడు ఏండ్లకు ఒకసారి నిర్వహిస్తారని ఆ పార్టీ సిద్దిపేట జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సందబోయిన ఎల్లయ్య తెలిపారు. పార్టీ కార్యాలయంలో విలేకరులతో ఆయన మాట్లాడుతూ పార్టీ సిద్దిపేట జిల్లా మూడో మహాసభలు ప్రజలందరూ సహకరించాలని, డిసెంబర్ 1న జరుగు బహిరంగ సభ విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. గ్రామస్థాయి శాఖలు, మండల మహాసభలు ముగించుకొని సిద్దిపేట జిల్లా మహాసభలో డిసెంబర్ 1, 2 తేదీల్లో గజ్వేల్ పట్టణంలో నిర్వహిస్తారని, రాష్ట్ర మహాసభలు సంగారెడ్డి పట్టణంలో నిర్వహింస్తారని, అఖిల భారత మహాసభలు తమిళనాడు రాష్ట్రంలో నిర్వహింస్తారని తెలిపారు. ఈ మహాసభల్లో గత మూడు ఏండ్లల్లో నిర్వహించిన పార్టీ ప్రజాసంఘాల పోరాటాలు ఉద్యమాలు సమీక్షించుకొని భవిష్యత్ కార్యాచరణ, నూతన నిర్మాణాన్ని ఏర్పాటు చేసుకోవడం జరుగుతుందని తెలిపారు. మహాసభల మొదటి రోజు సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి మాజీ ఎంపీ, ఎమ్మెల్యే తమ్మినేని వీరభద్రం , సీపీఐ(ఎం) కేంద్రం సభ్యులు జి నాగయ్య , సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు సీఐటీయూ రాష్ట్ర అధ్యక్షులు చుక్కా రాములు, జిల్లా కార్యదర్శి ఆముదాల మల్లారెడ్డి, సిద్దిపేట జిల్లా నాయకత్వం పాల్గొంటుందని తెలిపారు. మొదటిరోజు భారీ బహిరంగ సభ పట్టణంలో నిర్వహించడం జరుగుతుందని, రెండో రోజు ప్రతినిధుల సభ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. గజ్వేల్ ప్రాంతంలో సీపీఐ(ఎం)కి కార్మిక, రైతు విద్యార్థి సంఘాలు ఉన్నాయని తెలిపారు. సీపీఐ (ఎం)గా, ప్రజా సంఘాలుగా కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరించిన కార్మిక, రైతాంగ, ఉద్యోగ,ఉపాధి వ్యతిరేక విధానాలకు పోరాటాలు నిర్వహిచామన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు బండ్ల స్వామి, మండల కార్యదర్శి రంగారెడ్డి, పట్టణ కార్యదర్శి వెంకటాచారి పాల్గొన్నారు.

నవతెలంగాణ-మద్దూరు

డిసెంబర్ 1,2, తేదీన సిద్దిపేట జిల్లా గజ్వేల్ పట్టణంలో జరిగే సీపీఐ(ఎం) మూడో మహాసభలను జయప్రదం చేయాలని ఆ పార్టీ మద్దూరు మండల కార్యదర్శి ఎండి షఫీ పిలుపునిచ్చారు. బుధవారం మద్దూరు మండలంలోని పలు గ్రామాల్లో పర్యటించి పార్టీ మహాసభలను జయప్రదం చేయాలని కార్యకర్తలను కోరారు. ఈ కార్యక్రమంలో గూడ రాజయ్య, దయ్యాల కనకయ్య, బాలి కరుణాకర్, నర్సింలు, సుధాకర్, హమాలీ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

మహిళా శక్తి క్యాంటీన్ ప్రారంభం

- మున్సిపల్ కమిషనర్



నవతెలంగాణ-సిద్దిపేట

కోర్టు ప్రాంగణంలో మహిళల శక్తిని క్యాంటీన్‌ను మున్సిపల్ కమిషనర్ అశ్రిత్ కుమార్ ప్రారంభించారు. గురువారం ఉదయం 5 గంటలకు పారిశుధ్య కార్మికుల హాజరును పరిశీలించారు. వార్డుల్లోకి వెళ్లి ప్రతి ఇంటి నుంచి తడి, పొడి, హానికరం చెత్తను సేకరించాలని ఆదేశించారు. సిటిజన్ క్లబ్ వద్ద వర్షాకాలంలో మురికి కాలువలో సిల్ట్, చెత్త నిలువ ఉండడం వలన వర్షం నీరు ఇబ్బందికరంగా ఉందని జేసీబీ సహాయంతో మురికి కాలు పై ఉన్నటువంటి స్లాబ్‌ను తొలగించి మురికి కాలువలో ఉన్న చేతను తొలగించాలని సానిటరీ ఇన్స్పెక్టర్ సతీష్‌ని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

టచ్ లెస్ అగ్రికల్చర్ మోటార్ స్టార్టర్



నవతెలంగాణ-సిద్దిపేట

బావుల వద్ద కరెంటు షాక్‌తో చాలామంది రైతులు మరణించారని, ఆ ఇబ్బందులను తప్పించడానికి టచ్ లెస్ అగ్రికల్చర్ మోటార్ స్టార్టర్ యంత్రాన్ని విద్యార్థి ప్రనూష తయారుచేసి ప్రదర్శిస్తున్నారని గైడ్ టీచర్ సురేందర్ రెడ్డి, టీపీటీఎఫ్ జిల్లా అధ్యక్షులు విజేందర్ రెడ్డి తెలిపారు. గురువారం వారు మాట్లాడుతూ వ్యవసాయ రంగానికే కాకుండా, ఇంటి వద్ద, వ్యాపార సముదాయాల్లో దీన్ని ఉపయోగించుకోవచ్చని, స్టార్టర్‌ను ముట్టుకోకుండానే మోటర్ ఆన్, ఆఫ్ చేసుకోవచ్చన్నారు.

నర్సరీల్లో మొక్కలను సిద్ధంగా ఉంచాలి



నవతెలంగాణ-మద్దూరు

వన మహోత్సవంలో మొక్కలు నాటే సమయానికి నర్సరీల్లో మొక్కలను సిద్ధంగా ఉంచాలని మద్దూరు ఎంపీడీవో రామ్మోహన్ కోరారు. ఈ సందర్భంగా దూల్మిట్ట మండలంలోని తోర్నాల, బెక్కల్, దూల్మిట్ట, గ్రామాల్లోని నర్సరీలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వచ్చే వన మహోత్సవం నాటికి మొక్కలు సిద్ధంగా చేయాలని ఆయన అధికారులను ఆదేశించారు. అదేవిధంగా తోర్నాల గ్రామంలో ఆయిల్ ఫామ్ మొక్కలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు సిద్దేశ్వర్, మహేందర్, శ్రీనివాస్, టి ఏ దేవేందర్ ,ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

సామాజిక సేవలో రోటరీ



- పాఠశాల విద్యార్థులకు సైకిళ్ల పంపిణీ

నవతెలంగాణ-ములుగు

సామాజిక బాధ్యతతో రోటరీ క్లబ్ పని చేస్తున్నదని రోటరీ క్లబ్ ఆఫ్ గజ్వేల్ అధ్యక్షులు సామల నరసింహారెడ్డి అన్నారు. గురువారం ములుగులో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాఠశాల విద్యార్థులకు సైకిళ్లను పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పాఠశాల విద్య కోసం మరింత తొందరగా విద్యాలయానికి చేరుకునేందుకు సైకిళ్ల ఎంతో దోహదపడతాయని చెప్పారు. ప్రతి విద్యార్థి నాణ్యమైన విద్యను అందుకోవాలని రోటరీ లక్ష్యామని చెప్పారు. బాలికల విద్యాశాతాన్ని పెంపొందించే దిశగా పనిచేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో క్లబ్ కార్యదర్శి శ్రీనివాస్ గౌడ్, కోశాధికారి సాయి రెడ్డి, ఆయా విభాగాల చైర్మెన్లు చంటి, కర్ణాకర్ రెడ్డి, జగదీశ్వర్, బాబు గౌడ్‌లతో పాటు క్లబ్ సభ్యులు, విద్యార్థులు పాల్గొన్నారు.

క్రీడాకారుల ప్రోత్సాహం కోసం సీఎం కప్పు



నవతెలంగాణ-సిద్దిపేట

క్రీడాకారులను ప్రోత్సహించడానికి సీఎం క్రికెట్ కప్పు టోర్నమెంట్‌ను నిర్వహిస్తున్నట్లు కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు అత్తు ఇమామ్, టోర్నీ నిర్వాహకులు గడ్డం శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. గురువారం జరిగిన మ్యాచ్‌లోఎంఆర్ఆర్ సేన ఇర్కోడు, జీపీఆర్ఎంఎస్‌డీ గోపులాపూర్ మధ్య జరిగిన మ్యాచ్‌లో ఎంఆర్ఆర్ సేన గెలిచిందని, ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్‌గా సల్మాన్, బచ్చాయిపల్లి, చంద్లాపూర్‌ల మధ్య జరిగిన మ్యాచ్‌లో చంద్లాపూర్ గెలిచిందని, ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ శ్రీనివాస్, రాజ్ గోపాల్ పేట్ సీటీడీ స్పోర్ట్స్ క్లబ్‌ల మధ్య జరిగిన మ్యాచ్‌లో సీటీడీ స్పోర్ట్స్ క్లబ్ గెలుపొందిందని, ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ శివకుమార్, అడ్వెంచర్స్ టీం , గణేష్ నగర్‌ల మధ్య జరిగిన మ్యాచ్‌లో అడ్వెంచర్స్ టీం గెలిచిందని, ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్ బన్నీ నిలిచాడని తెలిపారు. అనంతరం ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్ అందించిన వారికి బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ క్రికెట్ అసోసియేషన్ సిద్దిపేట జిల్లా చెంది రెడ్డి నరేందర్ రెడ్డి, శివ, నరేష్, పాల్గొన్నారు.

బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జ్యోతి బాపూలే వర్ధంతి



నవతెలంగాణ-సిద్దిపేటకలెక్టరేట్

జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలో గురువారం వెనుకబడిన తరగతుల శాఖ జిల్లా కార్యాలయంలో మాట్లాడుతూ మహాత్మ జ్యోతి బాపూలే 134 వర్ధంతి కార్యక్రమం జరిగిం ది. ఈ కార్యక్రమానికి. సిద్దిపేట జిల్లా ఏబీసీడీఓ అధికారి ఏం .భద్రయ్య హజరై మాట్లాడుతూ వెనుకబడిన తరగతుల బీసీ కులాల, కుల వివక్షత అంటరానితనం పైన పోరాడినారు. అదేవిధంగా 1948లో సత్యశోధకు ఏర్పాటు చేసి మహిళలకు విద్యను అందించిన భారతదేశ మొట్టమొదటి ఉపాధ్యాయుడు మొదటిసారి విద్యను అందించిన ఘనత వారికే దక్కుతుందని తెలిపారు. ఇలా ఎన్నో వర్ధంతి కార్యక్రమంలో తీసుకోవాలని చెప్పినారు. ఈ కార్యక్రమంలో జి.ఉదయ్. సీనియర్ అసిస్టెంట్(ఏబిసిడిఓ) ఆఫీసర్, ఎస్ మహేష్ జూనియర్ అసిస్టెంట్ , (ఏబీసీడీఓ) ఎస్ రాజు. హెచ్ డబ్ల్యుఓ ఇతర ఆఫీసు సిబ్బంది, పాల్గొన్నారు.

విద్యుత్ షాక్ తగిలి యువతి మృతి




నవతెలంగాణ-చేర్యాల

విద్యుత్ షాక్ తగిలి యువతి మృతి చెందిన సంఘటన చేర్యాల మండలం నాగపురి గ్రామంలో గురువారం చోటు చేసుకుంది. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన మజ్జిగ కావ్య (16) ఇంటివద్ద ఉన్న కులాయి నుంచి నీళ్లను మోటారు ద్వారా తీసేందుకు మోటారు ఆన్ చేసే క్రమంలో ప్రమాదవశాత్తూ విద్యుత్ వైరు తగిలి అక్కడికక్కడే మృతి చెందింది. కాగా కావ్య పుట్టిన రోజు గురువారం కావడం, అదే రోజు మృతి చెందడంతో కుటుంబసభ్యుల రోదనలు పలువురిని కంట తడిపెట్టించాయి.

మోటార్ సైకిల్ చోరి చేసిన వ్యక్తికి జైలు శిక్ష

-గజ్వేల్ సీఐ బి. సైదా



నవతెలంగాణ-గజ్వేల్ రూరల్: మోటార్ సైకిల్ చోరీ చేసిన ఘటనలో ఓ వ్యక్తికి ఆరు నెలల జైలు శిక్ష పడింది. ఈ సంఘటన గజ్వేల్ పట్టణంలో గురువారం చోటుచేసుకుంది. స్థానిక సీఐ బి.సైదా కథనం ప్రకారం మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అల్వాల్, సూర్యనగర్ గ్రామానికి చెందిన శంకర్ సింగ్ గత మూడు నెలల క్రితం ఒక మోటార్ సైకిల్ దొంగతనం చేశాడు. ఈ కేసు విషయంలో నిందితున్ని అరెస్టు చేసి జ్యుడిషియల్ రిమాండ్‌కు పంపించామన్నారు. తదుపరి కేసు విచారణ పూర్తి చేసి కోర్టులో చార్జిషీట్ దాఖలు చేశామన్నారు. అడిషనల్ జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ బి. ప్రియాంక కేసు విచారణ జరిపి నిందితుని పై నేరం రుజువు కావడంతో 6 నెలల జైలు శిక్ష విధించారు. నేరస్తులకు శిక్ష పడడానికి అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ కే శంకర్, ఏఎస్ఐ గోపాల్ గౌడ్, ఇన్స్పెక్టర్ బి సైదా, కోర్టు కానిస్టేబుల్ కుమార్ కీలక పాత్ర వహించారన్నారు. అధికారులకు త్వరలో పోలీస్ కమిషనర్ డాక్టర్ బి అనురాధ రివార్డు అందజేయడం జరుగుతుందని బి. సైదా తెలిపారు.

సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలి

- రూరల్ సీఐ శ్రీను



నవతెలంగాణ-సిద్దిపేటరూరల్

ఆలయాల్లో , ఫంక్షన్ హాల్‌లో దొంగతనాల నివారణకు సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సిద్దిపేటరూరల్ సీఐ శ్రీను సర్కిల్ పరిధిలో ఉన్న వివిధ ఆలయాల అధ్యక్షులు కమిటీ మెంబర్లు, ఫంక్షన్ హాల్ యజమానులతో ఎలాంటి దొంగతనాలు అసాంఘిక కార్యక్రమాలు జరగకుండా తీసుకోవలసిన జాగ్రత్త గురించి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు సిద్దిపేటరూరల్, రాజగోపాలపేట, చిన్నకోడూరు, బెజ్జంకి, పోలీస్ స్టేషన్లో పరిధిలో ఉన్న వివిధ టెంపుల్ అధ్యక్షులు, కార్యవర్గ సభ్యులు, వివిధ ఫంక్షనల్ యజమానులతో సిద్దిపేట రూరల్ సర్కిల్ కార్యాలయ ఆవరణలో దొంగతనాల నివారణ గురించి అసాంఘిక కార్యక్రమాలు నిర్వహించకూడదని సూచించారు. టెంపుల్, ఫంక్షన్ హాల్ ఏరియాలలో 360 డిగ్రీస్ కవర్ అయ్యే విధంగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలి. టెంపుల్లో ఏర్పాటుచేసిన హుండీలను మూడు, నాలుగు రోజులకు ఒకసారి లెక్కించుకొని సాధ్యమైనంతవరకు పెద్ద మొత్తంలో డబ్బులు లేకుండా చూసుకోవాలని సూచించారు. టెంపుల్‌లో ఉండే దేవుడు, దేవతా మూర్తులకు వార్షికోత్సవాలు తదితర పండుగలప్పుడు మాత్రమే బంగారం వస్తువులతో అలంకరించుకోవాలని మిగతా సమయాలలో గిల్టి నగలతో అలంకరించుకోవాలని సూచించారు. ఎవరైనా ఫంక్షనల్ వచ్చి ఇబ్బంది పెడితే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని తెలిపారు .గ్రామాల్లో ఊరు బయట ఉన్న టెంపుల్స్ పై గ్రామస్తులు నిఘా పెట్టాలని దొంగతనాల నివారణకు పోలీస్ శాఖకు సహకరించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో రూరల్ ఎస్ఐ అపూర్వ రెడ్డి, రాజగోపాలపేట ఎస్ఐ ఆసిఫ్, పాల్గొన్నారు.

ఘనంగా చెకుముకి సైన్స్ సంబరాలు



నవతెలంగాణ-సిద్దిపేట

పట్టణంలోని స్థానిక లయన్స్ భవనంలో జిల్లా స్థాయి చెకుముకి సైన్సు సంబరాలు ఘనంగా నిర్వహించినట్లు జేవీవీ ప్రతినిధులు తెలిపారు. జన విజ్ఞాన వేదిక రాష్ట్ర కమిటీ సభ్యులు మొలుగు బాలరాజు, స్థానిక డిగ్రీ కళాశాల అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ మధుసూదన్, అయోధ్య రెడ్డి, అకాడమీ మానిటరింగ్ ఆఫీసర్ భాస్కర్, జేవీవీ ప్రతినిధులు చెకుముకి ప్రతిభా పరీక్ష ప్రశ్నాపత్రాలను విడుదల చేశారు. ప్రతిభ పరీక్ష అనంతరము బహుమతుల ప్రధానోత్సవంలో పాల్గొన్న సిద్దిపేట జిల్లా విద్యాధికారి ఈ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ చెకుముకి సైన్ టాలెంట్ టెస్ట్‌లో సిద్దిపేట జిల్లా స్థాయిలో ప్రథమ స్థానం పొందిన విద్యార్థులు రాష్ట్ర స్థాయిలో మంచి ప్రతిభ కనబరిచి, జిల్లాకు మంచి పేరు తేవాలని అన్నారు. టూ టౌన్ సీఐ ఉపేందర్ మాట్లాడుతూ సమాజంలో నమ్మకాలు, మూఢనమ్మకాలపై బాల్యము నుంచి విద్యార్థులు విజ్ఞానాన్ని పెంపొందిం చుకొని, అవగాహన కలిగి ఉండాలని, వాస్తవం అవాస్తవా ల గురించి తెలుసుకోవాలని, సమాజాన్ని చైతన్యవంతంగా మార్చటంలో జన విజ్ఞాన వేదికతో కలిసి పనిచేస్తున్న ఉపాధ్యాయులకు అభినందనలు తెలిపారు. భోజన వసతి, బహుమతుల ప్రధానానికి సహకరించిన వీఎంఆర్ ఫౌండేషన్ చైర్మెన్ వంగ మహేందర్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు శాస్త్రీయ దృక్పదమును పెంపొందించుకొని శాస్త్రవేత్తలుగా తయారు కావాలన్నారు. జిల్లా అధ్యక్షులు తుమ్మ సత్యం మాట్లాడుతూ సిద్దిపేట జిల్లాలో పాఠశాల స్థాయిలో 24 వేల మంది విద్యార్థులు పాల్గొన్నారని, 57 పాఠశాలలు జిల్లా స్థాయిలో పాల్గొన్నాయని తెలియజేశారు. జిల్లాస్థాయిలో తెలుగు మీడియం విభాగం నుంచి ప్రథమ స్థానం జడ్పీహెచ్ఎస్ ఆకునూర్ చేర్యాల మండలం, ద్వితీయ స్థానం జెడ్పీహెచ్ఎస్ బాయ్స్ దౌల్తాబాద్, గవర్నమెంట్ ఇంగ్లీష్ మీడియం విభాగంలో ప్రథమ స్థానం జెడ్పీహెచ్ఎస్ ఇందిరానగర్, ద్వితీయ స్థానం జడ్.పి.హెచ్.ఎస్ నర్మెట్ట, గురుకుల విభాగంలో ప్రథమ స్థానం టీజీఎంఎస్ ఇర్కోడ్, ద్వితీయ స్థానంలో టీజీఎంఎస్ ముత్యాల చేర్యాల, ప్రైవేట్ ఇంగ్లీష్ మీడియం విభాగంలో ప్రథమ స్థానం శ్రీవాణి స్కూల్ భారత్ నగర్, ద్వితీయ స్థానం ఆర్విఎఫ్ పాఠశాలలు నిలిచాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో సెక్టోరియల్ అధికారి రామస్వామి, ఎంఈఓ ప్రభుదాస్, ప్రధాన కార్యదర్శి కనకరాజు, జేవీవీ ప్రతినిధులు సదత్ అలీ, రాజమౌళి, రామచంద్రన్, బాలకిషన్ , కె రామచంద్రం, కే ప్రశాంత్ , కే మహేందర్, రాజేందర్ ఎండీ అజీజ్, జీ ప్రవీణ్, కే తిరుపతిరెడ్డి, సిద్ధు, సంఘాల నాయకులు పాల్గొన్నారు.

తొలి సామాజిక విప్లవకారుడు పూలే

- డీబీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి దాసరి ఏగొండ స్వామి



నవతెలంగాణ-గజ్వేల్

దేశంలో కుల, మత వ్యవస్థల మూలంగా విద్యకు, సంపదకు, అధికారానికి దూరం అయిన అనాగారిన వర్గాలకు, మహిళలకు హక్కుల కొసం పోరాటం నడిపిన తొలి సామాజిక విప్లవకారుడు మహత్మ జ్యోతి రావు పూలే అని దళిత బహుజన ఫ్రంట్ రాష్ట్ర దాసరి ఏగొండ స్వామి, జిల్లా ప్రధాన కార్యదర్శి బ్యాగరి వేణులు అన్నారు. దళిత బహుజన ఫ్రంట్ అధ్వర్యంలో గురువరం గజ్వేల్ నియోజకవర్గంలో రాజిరెడ్డిపల్లి ప్రాథమిక పాఠశాలలో, పల్లెపాడు గ్రామంలో పూలే 134వ వర్ధంతి ని పూరష్కరించుకొని ఆయన చిత్ర పటానికి పూలమాల వేసి నివాళ్ళల ర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పూలే గులాంగిరి అనే పూస్తకం వ్రాసి ప్రజల్లో చైతన్యం కల్పించం న్నారు. వారు సామాజానికి చేసిన సేవలను పూస్తకాల రూపంలో చదివిన బాబా సాహెబ్ అంబేద్కర్ గారు తన గురువుగా ఎంచుకున్నరన్నారు. సామాజంలో ప్రతి ఒక్కరు పూలే గారి బాటలో నడవాలని సూచించారు.మహనీయుడు జ్యోతి రావు పూలే,సావిత్రిబాయి పూలే కళలుకన్న విద్యార్థుల పరిస్థితి అగమ్యగోచరంగా మారిందన్నారు. ఈ కార్యక్ర మంలో ఉపాధ్యాయులు, డీబీఎఫ్ సభ్యులు, పాల్గొన్నారు.

గురుకులంలో మృతి చెందిన విద్యార్థులకు సంఘీభావంగా క్యాండిల్ ర్యాలీ



నవతెలంగాణ-సిద్ధిపేట

తెలంగాణ రాష్టంలో గురుకుల పాఠశాల/కళాశాలలో చనిపోయిన విద్యార్థుల ఆత్మ శాంతి కలగాలని క్యాండీల్స్ ర్యాలీ నిర్వహించి, నివాళులు అర్పించినట్లు అఖిల భారతీయ విద్యార్థి పరిషద్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పవన్ తెలిపారు. గురువారం సాయంత్రం పట్టణంలో కొవ్వొత్తుల ర్యాలీని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి ఏడాది కాలంగా గురుకుల వసతి గృహాల్లో 38 సార్లు ఫుడ్ పాయిజన్ బారిన పడి వెలాది మంది విద్యార్థులు అస్వస్థకు గురయ్యారుని, తదితర కారణలతో దాదాపు 48 మంది విద్యార్థులు ప్రాణాలు కోల్పోయి, సరస్వతి నిలయాలు స్మశానవాటికల్ల దర్శనం ఇస్తుంటే, కనీస బాధ్యత లేని రేవంత్ సర్కార్ నిమ్మకు నిరుఎత్తినట్టు ప్రవర్తించాడని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థులకు సమస్యలు వస్తే చెప్పొకోవడానికి కనీసం విద్యాశాఖ మంత్రి దిక్కులేడన్నారు. ఈ కార్యక మంలో లో నగర కార్యదర్శి పరుశరామ్, అనీష్, సంజయ్, ధనుష్, శ్రవణ్, సాయి శంకర్ కార్యకర్తలు పాల్గొన్నారు.

నాసిరకం ఎరువులు విక్రయిస్తే కఠిన చర్యలు

- జిల్లా వ్యవసాయ అధికారి రాధిక



నవతెలంగాణ-రాయపోల్

రైతులకు నాసిరకం, కాలం చెల్లిన విత్తనాలు ఎరువులను విక్రయించకుండా నాణ్యమైన విత్తనాలు, ఎరువులను మాత్రమే ఫర్టిలైజర్ దుకాణ యజమానులు విక్రయించాలని సిద్దిపేట జిల్లా వ్యవసాయ అధికారి రాధిక అన్నారు. గురువారం రాయపోల్ మండలం వడ్డేపల్లి, అంకిరెడ్డిపల్లి, ఎల్కల్ గ్రామాల్లో ఫర్టిలైజర్ దుకాణాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాయపోల్ మండల వ్యాప్తంగా ఉన్న ఫర్టిలైజర్ దుకాణాలలో నాసిరకం విత్తనాలు, ఎరువులు, క్రిమిసంహారక మందులు విక్రయిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. రైతులు విత్తనాలు కానీ ఎరువులు కానీ కొనుగోలు చేస్తే తప్పనిసరిగా రసీదు ఇవ్వాలన్నారు. విత్తనాలు, ఎరువులు, పురుగుమందులు అధిక ధరలకు విక్రయాలు జరిపితే ఉపేక్షించేది లేదన్నారు. విత్తనాలు, పురుగుల మందులు, ఎరువుల స్టాక్ రిజిస్టర్ విధిగా నిర్వహించాలన్నారు. కాలం చెల్లిన విత్తనాలు, ఎరువులు, పురుగుల మందులు రైతులకు విక్రయించినట్లయితే అటువంటి ఫర్టిలైజర్ డీలర్ల పై కఠిన చర్యలు తీసుకోబడతాయన్నారు. ఫెర్టిలైజర్ దుకాణాలు నిరంతరం రైతులకు అందుబాటులో ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి ఆర్.నరేష్, ఫర్టిలైజర్ డీలర్లు తదితరులు పాల్గొన్నారు.

ఆర్మీలో చేరి దేశ రక్షణలో భాగస్వాములు కావాలి

- రిటైర్డ్ ఆర్మీ జవాన్ నీల చంద్రం



నవతెలంగాణ-తొగుట

అగ్నిపత్ స్కీం ద్వారా ఆర్మీలో చేరి దేశ రక్షణలో భాగస్వాములు కావాలని రిటైర్డ్ ఆర్మీ జవాన్ నీల చంద్రం సూచించారు. గురువారం మండలంలోని రాంపురం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్ శ్రీనివాస్ అధ్యక్షతన ఆజాద్ డిఫెన్స్ అకాడమీ వారి తరపున 10వ తరగతి ఉత్తీర్ణత తో ప్రభుత్వ ఉద్యోగం అవగాహన సదస్సు నిర్వహించారు. అగ్ని పత్ స్కీం ద్వారా ఆర్మీలో చేరడం వలన మంచి క్రమశిక్షణతో కూడిన శిక్షణ ఉంటుందన్నారు. మంచి వేతనంతో పాటు ఉన్నతమై విద్యప్రమన పత్రం లభిస్తుందని తెలిపారు. త్వద్వార దేశ సేవలో పాల్గొన్నామనే సంతృప్తితో పాటు జీవితంలో మంచి క్రమశిక్షణ కలిగిన జీవితం కొనసాగుతుందన్నారు. రక్షణ దళాలకులో చేరుటకు గజ్వేల్ పట్టణంలో ఆజాద్ డిఫెన్స్ అకాడమీ నెలకొల్పడం జరిగిందన్నారు. ఆసక్తి గల అభ్యర్థులకు ఏవైనా సందేహాలు ఉంటే తమని సంప్రదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ శ్రీనివాస్ మాట్లాడుతూ రిటైర్డ్ ఆర్మీ జవాన్ నీల చంద్రం తెలిపిన విషయాలను అనుస రించి రక్షణ దళాలలో చేరి ఈ సమాజంలో మంచి గుర్తింపు పొందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

మాలల సింహగర్జనకు తరలి రావాలి

- రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెన్న రాజు



నవతెలంగాణ-హుస్నాబాద్‌రూరల్

మాలల సింహగర్జనకు హుస్నాబాద్ నియోజకవర్గం నుంచి పెద్ద ఎత్తున తరలిరావాలని జాతీయ మాల మహానాడు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెన్న రాజు గురువారం ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు. రాజ్యాంగాన్ని కాపాడుకోవ డం కోసం మాలలు ఐక్యం కావలసిన అవసరం ఉన్నద న్నారు. మాలలు ఎవరికి వ్యతిరేకం కాదని, దళిత గిరిజన బహుజనుల పైన జరిగిన దాడులకు వ్యతిరేకంగా ముందుండి పోరాటం చేసిన చరిత్ర మాలలదని తెలిపారు. ఎస్సీ వర్గీకరణ సుప్రీంకోర్టు తీర్పును వ్యతిరేకిస్తూ, పునర్ పరిశీ లన చేయాలని కోరారు. డిసెంబర్ 1న జరిగే మాలల సింహగర్జనకు నియోజకవర్గ కన్వీనర్ ఆరె కిశోర్ ఆధ్వర్యంలో నియోజక వర్గం నుంచి పెద్ద ఎత్తున బయలుదేరాలని పిలుపునిచ్చారు.

కారణ జన్ముడు మాజీ సీఎం కేసీఆర్

- బీఆర్ఎస్ మండల అధ్యక్షులు జీడిపల్లి రాంరెడ్డి



నవతెలంగాణ-తొగుట

తెలంగాణ కోసం ప్రాణత్యా గానికి సిద్ధపడ్డ కేసీఆర్ కారణ జన్ముడిగా చరిత్రలో నిలిచిపోయా రని బీఆర్ఎస్ మండల అధ్యక్షులు జీడిపల్లి రాంరెడ్డి పేర్కొన్నారు. గురువారం విలేకులతో ఆయన మాట్లాడుతూ నవంబర్ 29న దీక్షా దివస్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. తెలంగాణ మలి దశ ఉద్యమంలో, తెలంగాణ కోసం కేసీఆర్ నాయకత్వంలో అలుపెరుగని పోరాటం సాగించారణ అభిప్రాయం వ్యక్తం చేశారు. ఎంత పోరాటం చేసి నా తెలంగాణ రాష్ట్రం సిద్ధించక పోవడంతో 2009 నవంబర్ 29న సిద్ధిపేట రంగదాంపల్లి చౌరస్తాలో "తెలం గాణ వొచ్చుడో కేసీఆర్ సచ్చుడో" అని ఆమరణ దీక్షకు పూనుకోవడంతో ఉద్యమం ఉధృతంగా కొనసాగిందన్నారు. కెసిఆర్ ను కరీంనగర్ లోనే అరెస్టు చేయడం, ఖమ్మం జైలుకు తరలించడంతో ఉద్యమం ఉవ్వెత్తున లేవడం, తెలం గాణ స్వరాష్ట్ర సాకారం అయ్యిందని హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంను దీక్షా దివస్ పేరున బీఆర్ఎస్ ఆధ్వర్యం లో సిద్ధిపేటలోని జిల్లా బీఆర్ఎస్ కార్యాలయం లో మాజీ మంత్రి తన్నీరు హరీశ్‌రావు, జిల్లా పార్టీ అధ్యక్షులు కొత్త ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో ఈనెల 29న కార్యక్రమాలు నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారన్నారు. కార్యక్రమానికి మండలంలోని ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు, గ్రామ పార్టీ అధ్యక్షులు, బీఆర్ఎస్ శ్రేణులు హాజరై విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో సొసైటీ వైస్ చైర్మెన్ కుర్మ యాదగిరి, బీఆర్ఎస్ నాయకులు సూతారి రమేష్, భాస్కర్ గౌడ్, శ్రీని వాస్ గౌడ్, నర్సింలు, అరుణ్ కుమార్, ఆంజనేయు లు తదితరులు ఉన్నారు.

ఆటోను ఢీకొట్టిన కారు..ఇద్దరికీ గాయాలు

నవతెలంగాణ-కొండపాక

కొండపాక మండలం తిమారెడ్డిపల్లి శివారులో గురువారం ఆటోను కారు ఢీ కొట్టిన సంఘటనలో ఇద్దరికీ గాయాలయ్యాయి. వివరాల్లోకి వెళితే వేములవాడ మల్లారం నుంచి హైదరాబాద్ వెళుతున్న కారు తిమారెడ్డిపల్లి శివారులో ఆటోను ఒవర్ టెక్ చేయబోయి అదే ఆటోను ఢీ కొట్టింది. దాంతో కారులో ప్ర యాణం చేస్తున్న అమృత , రవీందర్ రెడ్డి లకు గాయాలయ్యాయి. సమాచా రం తెలుసుకున్న 108 అంబులెన్స్ సిబ్బంది మహేందర్, శ్రీనివాస్ చేరుకొ ని ప్రథమ చికిత్స చేసి ప్రభుత్వ గజ్వేల్ ఆసుపత్రికి తరలించారు.



నేషనల్ రూరల్ లైవుడ్ మిషన్ ద్వారా ఉపాధి



-జిల్లా లీడ్ బ్యాంక్ మేనేజర్ హరిబాబు

నవతెలంగాణ-సిద్ధిపేటకలెక్టరేట్

జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయం లీడ్ బ్యాంక్ ఆఫీసులో గురువారం జిల్లా లీడ్ బ్యాంక్ మేనేజర్ హరిబాబు నవతెలంగాణతో ఒక ప్రకటనలో తెలిపారు. వ్యవసాయ కార్యకలాపాలు అనుబంధం పుట్టగొడుగుల పెంపకం, సేంద్రియ వ్యవసాయం కూరగాయలు పంటలు. పాడి, పరిశ్రమ, పౌల్ట్రీ, సెరికల్చర్, పిసి కల్చర్, పూల పెంపకం, మేక గొర్రెలు, పందుల పెంపకం, సేవలు, బ్యూటీ పార్లర్ మరి సాల్కాన్, టైలరింగ్ బోటిక్, గ్రామీణ ఎకో- టూరిజం, రెస్టారెంట్ క్యాటరింగ్ సేవలు, ఇంటర్నెట్ కి ఫోటోగ్రఫీ, ట్రేడింగ్, టీ /ఐస్/ క్రీమ్ /పాలు శీతాకాల పానీయాలు దుకాణం,తదితర కొరకు రుణ దరఖాస్తు ఫారమ్‌తో ఎస్ఆర్ఎల్ఎంఎం/ ఎస్ఆర్ఎల్ఎం లెటర్‌తో సహా యూనియన్ లక్ష పతి దీదీ పథకం కింద జిల్లాలో ప్రతి బ్యాంకు బ్యాంకులు స్వయం ఉపాధి జీవనో ఉపాధి కొరకు రుణాలు మంజూరు చేస్తారన్నారు. ఒక సభ్యురాలికి రూ.లక్ష నుంచి 5లక్షల వరకు మంజూరు చేస్తామన్నారు. గ్రూపులో పొదుపులో సభ్యురాలు నెల వాయిదా పకారం చెల్లిస్తూ ఉండాలని తెలిపారు.

కేజీబీవీలో బాలిక సాధికారత ప్రోగ్రామ్



నవతెలంగాణ-మర్కుక్

బాలికల సాధికారత దిశగా కేజీబీవీ విద్యాలయాలు పనిచేస్తున్నాయని జగిత్యాల కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్ భాగ్యలక్ష్మి అన్నారు. మండల కేంద్రమైన మర్కుక్ కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో విద్యార్థులకు కెరీర్ గైడెన్స్‌పై ,బ్యాడ్ టచ్ గుడ్ టచ్ ,సైబర్ క్రైమ్, బాల్య వివాహాలు అనే విషయాలు పై అవగాహన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన స్పెషల్ ఆఫీసర్ ఐసీడీఎస్ సూపర్‌వైజర్ దేబోరా రాణి మాట్లాడుతూ కేజీబీవీ పాఠశాలలు బాలికల విద్య ప్రోత్సాహం, సాధికారత దిశగా ముందుకు సాగుతున్నారన్నారు. కేజీబీవీల్లో చదివిన విద్యార్థులు టీచర్లు, డాక్టర్లు, ఇంజనీర్లుగా సమాజంలో అత్యున్నత స్థాయిలో సేవలందించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మర్కుక్ ఏఎస్ఐ రవీందర్, కానిస్టేబుల్ జ్యోతి, నరేష్, కస్తూర్బా పాఠశాల ఉపాధ్యాయులు శ్రీలత, రోజా, విద్యార్థులు, తదితరులున్నారు.

చెకుముకి సైన్స్‌లో ప్రథమ స్థానం ఇర్కోడ్ మోడల్ స్కూల్



-ప్రిన్సిపల్ రవీందర్ గౌడ్

నవతెలంగాణ-సిద్ధిపేటరూరల్

సిద్ధిపేటలో జరిగిన జిల్లా చెకుముకి సైన్స్ టాలెంట్ టెస్ట్‌లో భాగంగా సిద్ధిపేటరూరల్ మండలం ఇర్కోడ్ మోడల్ స్కూల్ విద్యార్థులు సూర్యతేజ్ మైకేల్ ఉదయ్ పోటీలో పాల్గొని జిల్లా ప్రథమ స్థానంలో నిలిచి రాష్ట్ర స్థాయికి ఎంపికయ్యారని పాఠశాల ప్రిన్సిపల్ రవీందర్ గౌడ్ తెలిపారు. రాష్ట్రస్థాయికి ఎంపికైన విద్యార్థులుకు ఉపాధ్యాయులు అభినందించారు.

అధికారంలో లేనప్పుడు క్రియాశీలకంగా పని చేసా

- తనకే సిద్దిపేట మార్కెట్ కమిటీ చైర్మెన్ పదవి ఇవ్వాలి
- కాంగ్రెస్ మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు ముద్దం లక్ష్మి

నవతెలంగాణ-సిద్దిపేట



కాంగ్రెస్ అధికారంలో లేనన్ని రోజులు పార్టీలో కీలకంగా పనిచేసిన, తనకు సిద్దిపేట మార్కెట్ కమిటీ చైర్మెన్ ఇవ్వాలని మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు ముద్దం లక్ష్మి పార్టీ పెద్దలకు విజ్ఞప్తి చేశారు. ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకర్లతోఆమె మాట్లాడుతూ గత ఏడేండ్లుగా మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలుగా పార్టీ అప్పగించిన బాధ్యతలు అన్నింటిని సక్రమంగా నెరవేర్చానన్నారు. జిల్లావ్యాప్తంగా గ్రామ గ్రామాన తిరిగి 6వేల మందితో పార్టీ సభ్యత్వం చేయించానని గుర్తు చేశారు. సిద్దిపేట మార్కెట్ కమిటీ చైర్మెన్ ఓసి మహిళకు ఉన్నందున మార్కెట్ కమిటీ చైర్మెన్ పదవి తనకు ఇవ్వాలన్నారు. ఈ సమావేశంలో మహిళా కాంగ్రెస్ నాయకులు తొడంగల్ రజిని, గొట్టే కవిత, సనా, బొంగురం శారద రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

గ్రామ పంచాయతీ రికార్డులు తనిఖీ



-డీఎల్పీఓ మల్లికార్జున్ రెడ్డి

నవతెలంగాణ-సిద్ధిపేటరూరల్

నారాయణరావుపేట గ్రామ పంచాయతీ కార్యాలయంలో గురువారం డీఎల్‌పీఓ మల్లికార్జున్ రెడ్డి పంచాయతీ రికార్డులను తనిఖీ చేశారు. గ్రామ పంచాయతీ బ్యాలెన్స్ వివరాలు, ఖర్చులు, పన్నుల వసులు, లైసెన్సుల ఫీజులు, జనరల్ ఫండ్, 15వ ఆర్థిక ప్రణాళిక నిధుల వినియోగంతో పాటు పలు రికార్డులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీరాములు, ఎంపీవో శ్రీనివాస్ రావు, సిబ్బంది పాల్గొన్నారు.

మా ఇంటి మహాలక్ష్మి కానుకలు అందజేత



నవతెలంగాణ -దుబ్బాక

కత్తి కార్తీక ఫౌండేషన్ ఆధ్వర్యంలో గర్భిణీలకు అంది స్తున్న "మా ఇంటి మహాలక్ష్మి" సీమంతం కానుకలను గురువారం అక్బర్ పేట-భూంపల్లి మండల పరిధిలోని పోతారెడ్డిపేట గ్రామా నికి చెందిన ఎల్కపల్లి బాబాయి, నారెడ్ల రమ్య, కలవల శ్యామలకు ఫౌండేషన్ వ్యవస్థాపకురాలు, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కత్తి కార్తీక గౌడ్ చేతుల మీదుగా అందజేశారు.ఆమె వెంట మాజీ ఏఎంసీ చైర్ పర్సన్ సీహెచ్ జ్యోతి కృష్ణ, మాజీ సర్పంచ్ పీ.శంకర్, బీఆర్ఎస్ గ్రామాధ్యక్షులు యాదగిరి, సీనియర్ నాయకులు కొత్త దేవిరెడ్డి, కామోజీ అనురాధ, బండి మురళి గౌడ్, కల్లుబండి ఎల్లం, బాబూలాల్ గౌడ్, సాయాగౌడ్ పలువురున్నారు.

రామాలయం పునర్నిర్మాణానికి స్థల పరిశీలన



నవతెలంగాణ-తొగుట

ప్రాజెక్టు ముంపునకు గురైన రామాలయం పునర్నిర్మాణం కోసం కాంగ్రెస్ దుబ్బాక నియోజ క వర్గం ఇన్చార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి స్థలాన్ని పరిశీలించారు. గురువారం మల్లన్న సాగర్ ముంపుకు గురైన మండల కేంద్రానికి చెందిన రామాలయం పునర్నిర్మాణం కోసం గ్రామస్థులతో కలిసి స్థలాన్ని పరిశీలించారు. వారితో పాటు ఆలయ కమిటీ సభ్యులు పబ్బతి మధుసూదన్ రెడ్డి, పబ్బతి శ్రీనివాస్ రెడ్డి, భూస మాధవరెడ్డి, మందపురం కృష్ణా రెడ్డి, నల్లబెల్లి ఆంజనేయులు, తొగుట మాజీ ఎంపీ పీ గాంధారి లతా నరేందర్ రెడ్డి, గంట రేణుక రవీందర్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు అక్కం స్వామి, మాజీ సర్పంచ్ పాగాల కొండల్ రెడ్డి, కొంగ రి నర్సింలు, పాల్గొన్నారు.

పంచదారతో 10 అడుగుల అద్భుత శివలింగం



నవతెలంగాణ-గజ్వేల్

శివునికి ఇష్టమైన కార్తీకమాసం పురస్కరించుకొని పంచదారను ఉపయోగించి 10 అడుగుల పొడవుతో శివలింగం, త్రిశులం , నాగదేవత, పరమేశ్వరుని చిత్రాలను అత్య అద్భుతంగా రూపొందించి రామకోటి కార్యాలయంలో గురువారం ఆవిష్కరించి ప్రత్యేకంగా పూజించి తన భక్తిని చాటుకున్నారు గజ్వేల్ పట్టణానికి చెందిన శ్రీరామకోటి భక్త సమాజం వ్యవస్థాపక, అధ్యక్షులు రామకోటి రామరాజు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భగవంతునికి ప్రసాదంగా ఉపయోగించే పంచదారతోనే చిత్రాన్ని వేషానన్నాడు. సృష్టి లయకారకుడు పరమశివుడన్నాడు. కార్తీకమాసం అంతా భక్తులు శివుని సేవలో గడుపుతారన్నారు. భక్తితో సాధించనిది ప్రపంచంలో ఏదీ లేదన్నారు.

ఆకట్టుకుంటున్న ప్రాజెక్టులు



నవతెలంగాణ-సిద్దిపేట

పట్టణంలోని బాలికల పాఠశాలలో జరుగుతున్న జిల్లా స్థాయి ఇన్స్పైర్, సైన్స్ ఫెయిర్ ప్రదర్శనలు ఆకట్టుకుంటున్నాయి. సిద్దిపేట అర్బన్ తహసీల్దార్ సలీం ప్రాజెక్టులను సందర్శించి, విద్యార్థుల యొక్క ఆలోచనలను అడిగి తెలుసుకున్నారు. చందలాపూర్ ఉన్నత పాఠశాలకు చెందిన గైడ్ టీచర్ బాల్ లింగం తమ విద్యార్థులతో పెరియాస్కోప్‌ను , టెలిస్కోపులను ప్రదర్శించారు.

హుస్నాబాద్ ప్రధాన కేంద్రం కావాలి

- సమస్యల పరిష్కారం కోసం ఈ కార్యాలయం వేదిక అవ్వాలి
- రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్



నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్

నాలుగు జిల్లాలకు సరిహద్దులో ఉన్న హుస్నాబాద్ ప్రధాన కేంద్రంగా మారాలని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. గురువారం హుస్నాబాద్ పురపాలక సంఘం కార్యాలయ నూతన భవనాన్ని మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రారంభించారు. చైర్మెన్ ఆకుల రజిత, కమిషనర్ మల్లికార్జున్ లను చైర్‌లో కూర్చోబెట్టి మంత్రి , కలెక్టర్ మను చౌదరిలు సన్మానించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ హుస్నాబాద్ పక్కన కరీంనగర్ , హన్మకొండ, సిద్దిపేట జనగాం ఉంది భవిష్యత్‌లో టూరిజం , వ్యవసాయం , పరిశ్రమలు, ఉపాధి, వైద్యం ఇలా అన్నిట్లో ముందించి ఇతర ప్రాంతాల వారు కూడా ఇక్కడికి వచ్చేలా అభివృద్ధి జరగాలన్నారు. ప్రజల సమస్యల పరిష్కారం కోసం ఈ కార్యాలయం వేదిక కావాలన్నారు. ఈ ప్రాంత అభివృద్ధికి ప్రారంభకులు బొప్పరాజు లక్ష్మీకాంత రావు లాంటి వారంతా హుస్నాబాద్ అభివృద్ధిలో మంచి పాత్ర పోషించారన్నారు. పాత మున్సిపాలిటీలో పోస్ట్ ఆఫీస్, రిజిస్ట్రేషన్ ఆఫీస్‌లను తీసుకురావాలని జిల్లా కలెక్టర్ ఆదేశాలు ఇవ్వాలన్నారు. బొప్పరాజు లక్ష్మీకాంత రావు పేరు ఈ మున్సిపల్ భవనంకు పెడదాం పాలకవర్గం ఆమోదించాలన్నారు. బొప్పరాజు లక్ష్మీకాంత రావు నివాసాన్ని లైబ్రరీకి పెట్టుకుందామని విగ్రహం ప్రారంభ సమయంలో వారి కుటుంబన్ని అడిగామన్నారు. అభివృద్ధి నిరంతర ప్రక్రియ గతంలో పని చేసిన శాసన సభ్యులు ,సర్పంచ్ లు పనిచేసిన మున్సిపల్ చైర్మెన్‌లు, కౌన్సిలర్‌లు, అధికారులు సమన్వయంతో నిరంతరం పని చేశారన్నారు. హుస్నాబాద్ లో ఏ ఫంక్షన్ అయినా ఏ హెూటల్ లో అయినా ప్లాస్టిక్ ఉండకూడదని, దీనిని గురువారం నుంచి ప్రారంభించుకోవాలన్నారు. హుస్నాబాద్ సుంద రీకరణ ,మౌళిక వసతులు, హుస్నాబాద్ సమగ్ర డ్రైనేజీ సిస్టమ్ ఏర్పాటుచేయాటానికి నిధులు తీసుకొస్తామని చెప్పారు. ఆసుపత్రి 250 పడకలతో వైద్యరంగంలో ముందుడాలన్నారు. అధికారులు హుస్నాబాద్ నియోజకవర్గ అభివృద్ధిలో మరింత భాగస్వామ్యం కావాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మెన్ అనిత, కౌన్సిలర్లు ,సిద్దిపేట గ్రంథాలయ సంస్థ చైర్మెన్ లింగమూర్తి, హుస్నాబాద్ మార్కెట్ కమిటీ చైర్మెన్ తిరుపతి రెడ్డి, సైదాపూర్ మార్కెట్ కమిటీ చైర్మెన్ సుధాకర్ ఇతర ముఖ్య నేతలు పాల్గొన్నారు.

వెలవెలబోయిన పూలే దంపతుల విగ్రహాలు



-వర్ధంతిని విస్మరించిన మండల నాయకులు

నవతెలంగాణ-బెజ్జంకి

అణగారిన వర్గాల అభ్యున్నతికి ఎనలేని కృషి చేసిన జ్యోతిరావు పూలే దంపతుల విగ్రహాలు మండల కేంద్రంలో గురువారం వెలవెల బోయాయి. మండలం లోని అధికార, ప్రతిపక్ష, ప్రజాసంఘాల నాయకులు ప్రతియేటా పూలే దంపతుల జయంతి, వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించేవారు. జ్యోతిరావు పూలే వర్ధంతిని మండలంలోని నాయకులు విస్మరించడంతో చర్చనీయాంశంగా మారింది. జ్యోతిరావు పూలే దంపతుల చేసిన కృషిని కొనసాగించడానికి ఇన్నాళ్లు మండలంలోని నాయకులు జయంతి, వర్ధంతి వేడుకలను నిర్వహించారా..? లేకా హంగుఆర్బాలకు నిర్వహిం చారానే సందేహాలు ప్రజల్లో తలెత్తాయి. ఇకనైనా మహనీయుల కృషి, త్యాగాలను నాయకులు తమ స్వార్థ ప్రయోజనాలకు వినియోగించుకోవడం మానుకోవాలని పలువురు సూచించారు.

మట్టి రోడ్డు ప్రారంభం



నవతెలంగాణ-అక్కన్నపేట

అక్కన్నపేట మండలం జనగామ గ్రామ యమకాలనీ నుంచి గుబ్బడి తారు రోడ్డు వరకు మట్టి రోడ్డు మంజూరు అవ్వడంతో అట్టి పనులను గురువారం జనగామ గ్రామ శాఖ అధ్యక్షులు వల్లపు పరుశురాం, గుబ్బడి గ్రామ శాఖ అధ్యక్షుడు మెడబోయిన శ్రీను ఆధ్వర్యంలో గురువారం పనులను ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సింగిల్ విండో వైస్ చైర్మెన్ ఎగ్గిడి ఐలయ్య హాజరై మాట్లాడుతూ రోడ్లు గుంతలుగా ఉండడంతో, మట్టి రోడ్డు శాంక్షన్ చేయాలని మంత్రి పొన్నం ప్రభాకర్‌ను కోరిన వెంటనే మంజూరు చేశారన్నారు. ఇదే కాకుండా త్వరలో మరిన్ని అభివృద్ధి పనులు కూడా మంజూరు కాబోతున్నాయని తెలియజేశారు. మంత్రి పొన్నం హయాంలో జనగామ, గుబ్బడి అభివృద్ధిలో దూసుకుపోతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జనగామ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మట్టసుదన్, గ్రామ ఉపాధ్యక్షులు బైతి బీరయ్య, కాంగ్రెస్ నాయకులు అల్లాడి సతీష్, జాకాబ్, మోటే నాగరాజు, రాజేశ్వరరావు, పాల్గొన్నారు.

కేసీఆర్ పోరాటంతోనే రాష్ట్ర ఏర్పాటు

నవతెలంగాణ-గజ్వేల్

రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు పోరాటంతోనే తెలంగాణ కల సాకారమైందని బీఆర్ఎస్ గజ్వేల్ నియోజకవర్గ ఇన్చార్జి వంటేరు ప్రతాప్ రెడ్డి అన్నారు. గురువారం ఆయన మీడియాతో మాట్లాడారు. నాడు కేసీఆర్ చేపట్టిన ఉద్యమం భావితరాలకు స్ఫూర్తిదాయకమని తెలిపారు. కేసీఆర్ తెలంగాణ కోసం ఎంతో తపించారని, దేశంలో ఉండే నాయకులందరినీ ఒకే తాటి పై తెచ్చి కేంద్ర ప్రభుత్వం మెడలు వంచి దీక్షా దివస్ లాంటి దీక్షలు చేసి తెలంగాణ రాష్ట్రాన్ని తెలంగాణ రాష్ట్ర ప్రజలకు అందించారన్నారు. ఆనాడు కేసీఆర్ దీక్ష వల్ల తెలంగాణ వస్తే జైత్రయాత్ర, లేకుంటే నా శవయాత్ర ఉంటుందని ఉద్వేగంగా చెప్పడంతో అప్పటి కేంద్ర ప్రభుత్వం దిగి వచ్చిందని అన్నారు. కేసీఆర్ ఒక్కడితో మొదలైన తెలంగాణ ఉద్యమం నాలుగు కోట్ల తెలంగాణ రాష్ట్ర ప్రజలను కదిలించిందన్నారు. కరీంనగర్ నుండి దీక్ష దివాస్ కు బయలుదేరిన కేసీఆర్ తెలంగాణ వచ్చుడో కెసిఆర్ సచ్చుడో అనే ఉద్వేగ భరిత నినాదంతో ఆరోజు కెసిఆర్ బయలుదేరి చావు నోట్లో పులిపెట్టి తెలంగాణ రాష్ట్ర కల సాకారం చేసి తెలంగాణ రాష్ట్ర సాధించి పెట్టిన మహా నాయకుడు కేసీఆర్ అన్నారు. నేడు సిద్దిపేటలో జరిగే దీక్ష దివాస్‌లో మాజీ మంత్రి హరీష్ రావు, ఎమ్మెల్యే ప్రభాకర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు, పార్టీ కార్యకర్తలు పాల్గొంటారని ఆయన తెలిపారు. కార్యక్రమంలో గజ్వేల్ మున్సిపల్ చైర్మెన్ ఎన్.సి రాజమౌళి, ఏఎంసీ మాజీ చైర్మెన్ మాదాసు శ్రీనివాస్, వైస్ ఎంపీపీల రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ రవీందర్, వైస్ చైర్మెన్ జకీయొద్దిన్, జెడ్పీటీసీలు మంగమ్మ రామచంద్రం, పంగ మల్లేశం, జయమ్మ అర్జున్ గౌడ్, ఎంపీపీ పాండు గౌడ్ పీఎస్ఎస్ చైర్మెన్ రామకృష్ణారెడ్డి, ఎంపీపీ లతా రమేష్ గౌడ్, తదితరులున్నారు.



యాసంగిలో పొద్దుతిరుగుడు పంట మేలు

- తక్కువ నీటితో పంట సాగు
- మెలకువలు పాటిస్తే అధిక దిగుబడులు



నవతెలంగాణ-సిద్దిపేటఅర్బన్

వరి కోతలు పూర్తి చేసుకొని రైతులు యాసంగి సాగుకు సిద్దమవుతున్నారు. ఈ నేపథ్యంలో యాసంగిలో తక్కువ నీటితో తక్కువ కాలంలో చేతికచ్చే పొద్దుతిరుగుడు పంట సాగు రైతులకు లాభసాటిగా ఉంటుందని, మంచి లాభాలు గడించడమే కాకుండా నీటి ఎద్దటి సమస్య లేకుండా మంచి దిగుబడులు సాధించవచ్చని మండల వ్యవసాయాధికారి శ్రీనాథ్ సూచించారు. గురువారం సిద్దిపేటఅర్బన్ మండలం ఎన్సాన్‌పల్లిలోని పొద్దుతిరుగుడు పంటను పరిశీలించారు. పొద్దుతిరుగుడు సాగులో మెలుకువలు పాటిస్తే మంచి దిగుబడులు పొందవచ్చని తెలిపారు.

పొద్దుతిరుగుడు విత్తులు విత్తే సమయం..

సాధారణంగా 100 నుంచి110 రోజుల్లో తక్కువ నీటితడులతో పంట పూర్తవుతుంది. రబీలో నవంబర్ నుంచి డిసెంబర్ నెలల్లో, వేసవిలో నీటి పారుదల క్రింద సాగు చేసుకునే వారు జనవరి మూడో వారం నుంచి ఫిబ్రవరి రెండో వారం వరకు విత్తుకోవచ్చు. సాళ్ల మధ్య 45 సెం.మీ, మొక్కల మధ్య 30 సెం.మీ ఎడం పాటించాలి. ఒక ఎకరానికి 2 కిలోల విత్తనాలు అవసరం అవుతాయి. వరి తరువాత ప్రొద్దు తిరుగుడు వేసుకునే పక్షంలో డిసెంబరు ఆఖరి వారం నుంచి జనవరి మొదటివారం వరకు విత్తుకోవాలి.

ఎరువుల యాజమాన్యం..

పొద్దుతిరుగుడు పంటలో ఎరువుల యాజమాన్యం ముఖ్య పాత్ర వహిస్తుంది మంచి దిగుబడులు సాధించడానికి మొదటి దఫా విత్తిన తర్వాత నత్రజని 50శాతం (35 కిలోల యూరియా) తరువాత రెండో దఫాగా విత్తిన 30 రోజుల తరువాత మొగ్గ తొడిగే దశలో 25శాతం(18 కిలోల యూరియా), మూడో దఫాగా 50 రోజుల తరువాత పూవ్వు వికసించే దశలో 25శాతం(18 కిలోల యూరియా) ఒక ఎకరానికి వేసుకోవాలి. భాస్వరాన్ని సింగిల్ సూపర్ ఫాస్పేట్ రూపంలో 150 కిలోలు, పొటాష్ 20 కిలోలు ఆఖరి దుక్కిలో వేసుకోవాలి. పైపాటుగా ఎరువు వేసేటప్పుడు నేలలో తగినంత తేమ ఉండేటట్లు చూసుకోవాలి. గంధకం తక్కువగా ఉన్న నేలల్లో ఎకరాకు 10 కిలోల గంధకాన్ని జిప్సం రూపంలో (55 కిలోలు) ఎకరాకు వేస్తే నూనె శాతం పెరిగి అధిక దిగుబడులు పొందవచ్చు. 2 గ్రా బోరాక్స్ లీటరు నీటికి చొప్పున కలిపి పైరు పూతదశలో (ఆకర్షక పత్రాలు వికసించే దశలో) ఎకరాకు 200 లీటర్ల మందు ద్రావణం పిచికారి చేయాలి. దీనివలన గింజలు బాగా కడుతుంది. లేదా ఆఖరి దుక్కిలో ఎకరాకు 8 కిలోల చొప్పున బోరిక్ ఆమ్లాన్ని వేసుకోవడం ద్వారా అధిక దిగుబడి పొందవచ్చు.

కలుపు నివారణ..

కలుపు నివారణ కోసం విత్తిన 30 నుంచి 40 రోజుల వరకు పంటలో కలుపు లేకుండా చూసుకోవాలి. దీని వల్ల మొక్కలు మంచిగా పెరుగుతాయి. కలుపు నివారణ కోసం లీటరు నీటికి పెండిమిథాలిన్ 30శాతం ఈ.సి ద్రావణాన్ని 5 మి.లీ కలుపుకొని విత్తిన వెంటనే లేదా మరుసటి రోజు పిచికారి చేసుకోవాలి. విత్తిన 20 నుంచి 25 రోజుల తరువాత గొర్రుతో అంతరకృషి చేయాలి లేదా ఫినాక్సీప్రాప్ ఇథైల్ / క్విజలోఫాప్ ఇథైల్ 1.25 మి.లీ. లీటరు నీటికి కలిపి గడ్డిజాతి కలుపును నివారించవచ్చు.

చేర్యాలను రెవిన్యూ డివిజన్‌గా చేయాలి

- బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు బూరుగు సురేష్ గౌడ్



నవతెలంగాణ-చేర్యాల

ఈ ప్రాంత ప్రజల అభీష్టం మేరకే చేర్యాలను రెవిన్యూ డివిజన్ ఏర్పాటు చేయాలని బీజేపీ సిద్దిపేట జిల్లా ఉపాధ్యక్షులు బూరుగు సురేష్ గౌడ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. చేర్యాలను రెవిన్యూ డివిజన్‌గా ఏర్పాటు చేయాలని బీజేపీ ఆధ్వర్యంలో గురువారం మండల కేంద్రంలోని అంగడి బజారు అంబేద్కర్ విగ్రహం ఎదుట పోరుదీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా సురేష్ గౌడ్ మాట్లాడుతూ ఈ ప్రాంత ప్రజలను మోసం చేయడానికే అధికార కాంగ్రెస్ జేఏసీని ఏర్పాటు చేసిందని విమర్శించారు. రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ నాయకులు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి మరోసారి ఈ ప్రాంత ప్రజలను మోసం చేయడానికి దొంగ జేఏసీని సృష్టించి చేర్యాల డివిజన్ మరుగున పడడానికి, ఈ నాలుగు మండలాలను జనగామ జిల్లాలో కలపడానికి దొంగ నాటకానికి తెర తీశారని అన్నారు. కొమ్మూరి వల్లనే చేర్యాల నియోగ వర్గం పోయిందని, ఈ విషయం ఇక్కడున్న ప్రజలందరికీ తెలుసని అన్నారు. కాంగ్రెస్ జేఏసీ తలపెట్టిన సంకల్ప దీక్షకు ప్రజలు ఎవరు మద్దతు ఇవ్వొద్దని, కాంగ్రెస్ నాయకులను మీ గ్రామాలలో సంకల్ప దీక్ష దేనికోసం అని అడగాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి తోకల ఉమారాణి, జనగామ నియోజకవర్గ ఇంచార్జి దండ్యాల లక్ష్మారెడ్డి, సీనియర్ నాయకులు పోతుగంటి రామదాసు, నాలుగు మండలాల అధ్యక్షులు మన్న సత్య వర్ధన్,కాశెట్టి పాండు, నాగరాజు, సంతోష్ కుమార్, మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు ఉమా సురేష్ రెడ్డి, బీజేపీ సీనియర్ నాయకులు సంజీవరెడ్డి, బిక్షపతి రెడ్డి, సిద్ధారెడ్డి పాల్గొన్నారు.

రాజ్యాంగాన్ని కాపాడుకోవడం అందరి బాధ్యత



నవతెలంగాణ-కోహెడ

రాజ్యాంగాన్ని కాపాడుకోవడం అందరి బాధ్యతని, దాని కోసం మాల కులబాంధవులు ఐక్యంగా ఉండాలని షాన్ రేంజర్ల రాజేష్ అన్నారు. గురువారం మండలంలోని శ్రీరాముల పల్లి, బస్వాపూర్ గ్రామాల్లో మాల మహానాడు నాయకులతో నియోజకవర్గ కన్వీనర్ ఆరె కిశోర్ ఆధ్వర్యంలో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా రాజేష్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ కుట్రాలకు వ్యతిరేకంగా జాతీయ మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు పిల్లి సుధాకర్ మాలల మహా పాదయాత్ర భద్రాచలం నుంచి 16 జిల్లాలు వెయ్యి కిలోమీటర్లు, 38 రోజులు, 35 నియోజకవర్గాలలో పూర్తిచేసుకుని డిసెంబర్ 1వ తేదిన మాలల సింహగర్జన సభకు చేరుకుంటుందన్నారు. మాలల సింహగర్జనను విజయవంతం చేయాలని పిలుపుని చ్చారు. అనంతరం మహాత్మా జ్యోతిబాపూలే వర్ధంతి సందర్భంగా తన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్ర మంలో రాష్ట్ర నాయకులు మరాఠి మణిదీప్, జాతీయ మాల మహానా డు జిల్లా ఉపాధ్యక్షులు తలారి నర్సయ్య, జాల శ్రీనివాస్, బోలుమల్ల ఎల్లయ్య, మైల తిరుపతి, బందెల రాజమౌళి, బిట్ల సాగర్, మరాటి శ్రీనివాస్, నీరటి కనకయ్య, గుమ్మడి సాయి శ్రీరామ్, బిట్ల స్వామి, మేకల శ్రీకాంత్, మామిడి స్వామి, బిట్ల సంపత్‌కుమార్, సుంకె మొండయ్య, పాల్గొన్నారు.

బహుజన జీవితాల్లో తొలి వెలుగు పూలే







నవతెలంగాణ-సిద్దిపేట

మహాత్మా జ్యోతి రావు పూలే 134 వర్ధంతి సందర్భంగా సిద్దిపేట పాత బస్టాండ్ సర్కిల్ దగ్గర ఉన్న మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహానికి బీసీ, దళిత సంఘాల ఆధ్వర్యంలో పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మాజీ కౌన్సిలర్ బసంగారి వెంకట్, బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు నవీన్ గౌడ్, రాధారం నాగరాజు మాట్లాడుతూ అక్షరమే ఆయుధంగా చేసుకుని తన భార్యను ఒక ఉపాధ్యాయురాలుగా తీర్చిదిద్ది, అనేక పాఠశాలలు నెలకొల్పి అణగారిన వర్గాల జీవితాల్లో వెలుగులు నింపిన మహనీయుడన్నారు. మొట్టమొదటి సామాజిక విప్లవకారుడు మహాత్మా జ్యోతి రావు పూలే అని కొనియాడారు. పూలే ఆశయాలు కొనసాగిస్తాం అని తెలియజేసారు. భవిష్యత్‌లో బహుజనలు అందరూ ఒకటి అయ్యి రాజ్యాధికారం దిశగా అడుగులు వేయాలనాన్నరు. ఈ కార్యక్రమంలో నాయకులు కిరణ్, బండారు నరసింహులు, సంతు యాదవ్, గుడిసె ప్రభు, కిషోర్ బాబు, భార్గవ్ గౌడ్, రాజు, శీను, సుమన్ తదితరులు పాల్గొన్నారు.

కోహెడ: మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద అంబేద్కర్ సంఘం నాయకుల ఆధ్వర్యంలో మహాత్మా జ్యోతీబాపూలే 134వ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి, ప్రయివేట్ ఆసుపత్రిలోని రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాటాడుతూ అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం కృషి పనిచేసిన వ్యక్తి అని కొనియాడారు. విద్య విశ్వీకరణను సమర్థించిన మొదటి సంఘ సంస్కర్త అన్నారు. మహాత్ముల ఆశయాలు నెరవేరాలంటే యువత వారి అడుగుజాడల్లో నడవాలని కోరారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ సంఘం మాజీ మండల అధ్యక్షుడు మంద మల్లేశం, సామాజిక కార్యకర్త పిడిశెట్టి రాజు, డాక్టర్ వేల్పుల జయశంకర్, కాంగ్రెస్ మండల ప్రధాన కార్యదర్శి వేల్పుల వెంకట స్వామి, తెలంగాణ సామాజిక రాష్ట్ర బీసీ ఐఖ్య కూటమి కార్యదర్శి గోవిందు సురేష్, ముదిరాజ్ సంఘం జిల్లా నాయకులు తేలు యాదగిరి, నాయకులు, కేంసారం సంపత్, షేక్ ఇమామ్, విలసాగరం కృష్ణ, ఎర్రవెల్లి కుమార్, రవి, దేవేందర్, తుపాకుల రాజమౌళి, నారోజు రవీంద్ర చారి, రాజు, కిషోర్, నరేష్, రాజయ్య, నర్సయ్య, తదితరులు పాల్గొన్నారు.

రాయపోల్: బహుజనుల జీవితాల్లో తొలి వెలుగులు నింపిన వైతాళికుడు మహాత్మ జ్యోతిరావు పూలే అని రాయపోల్ ప్రెస్ క్లబ్ మండల అధ్యక్షులు పుట్ట రాజు అన్నారు. గురువారం రాయపోల్ మండల కేంద్రంలో మహాత్మ జ్యోతిరావు పూలే 134 వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి ఘన నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పూలే చీకటిని తరిమే వెలుతురు సామాజిక శాస్త్రవేత్త అన్నారు. సామాజిక అసమానతల్లో నలిగిపోతున్న బతుకుల్లో విద్య ద్వారా కొత్త వెలుగులు నింపిన మహనీయుడు అన్నారు. జ్యోతిరావు పూలే కాలం నాటికి దేశంలో ఇదే పరిస్థితి కొనసాగింది. బ్రాహ్మణీయ ఆధిపత్య భావజాలాన్ని సమాజం నుంచి పారదోలేందుకు తన జాతిని చైతన్యవంతంగా తీర్చిదిద్దేందుకు తన జీవితాన్నే ధారపోసిన త్యాగధనుడు పూలే అన్నారు. ఆ యోధుడు సాగించిన పోరాటాన్ని బహుజనులను అక్షరాసుయులుగా చైతన్యవంతులుగా తీర్చిదిద్దేందుకు నిరంతరం కృషి చేశారు. ఈ కార్యక్రమంలో దళిత బహుజన సంఘాల నాయకులు బ్యాగరి నవీన్, విజ్ఞాన్, చాణక్య, నిఖిల్, వెంకటేష్, కనకయ్య, రాజు, యాదగిరి, శ్రీకాంత్, చంద్రయ్య, పాల్గొన్నారు.